## రాజకీయ కుట్రలతో రాష్ట్ర అభివృద్ధిని ఆపలేరు



16లో...


# కరీంనగర్ వార్త

సోమవారం 14, నవంబర్ 2022 | 16 పేజీలు


# పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం నూతన అపార్ట్‌మెంట్‌లు, భవనాల నిర్మాణాలు విషయంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టుతున్నారు. జగిత్యాల జిల్లాలో దళారుల ప్రమేయంతో పర్మీషన్ లేకుండా అపార్ట్‌మెంట్లు, భవన నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, ధర్మపురి, రాయికల్ ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. కాగా నూతనంగా జగిత్యాల జిల్లా ఏర్పాటు కాగా అప్పటి నుండి అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది. జిల్లాలో నీటి వసతి ఎక్కువగా ఉండడం చేత వ్యవసాయం రంగం ఎంతగానో అభివృద్ధి చెందింది.

అనుమతులు లేకుండానే పనులు ప్రారంభం

రెండు అంతస్తుల పర్మిషన్, నాలుగు అంతస్తుల నిర్మాణం

చోద్యం చూస్తున్న అధికారులు



2 లో..

## ఎమ్మెల్యే రసమయిపై దాడి

గన్నేరువరంలో ఉద్రిక్తత

పోలీసుల లాఠీచార్జి

కాంగ్రెస్, బిజెపి నేతలపై ఎమ్మెల్యే ఫిర్యాదు



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కారుపై ఆదివారం ఆందోళనకారులు దాడి చేశారు. గన్నేరువరం డబుల్ రోడ్డు కోసం కాంగ్రెస్, బిజెపి నాయకులు గ్రామస్తులతో కలిసి ఆందోళన చేస్తున్న సమయంలోనే ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కారు అటువైపు రావడంతో గమనించిన ఆందోళన కారులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కారు ఆపకపోవడంతో ఆందోళనకారులు దాడికి దిగారు. దీంతో ఎమ్మెల్యే భయంలో కారులోపలే ఉండి కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో సమాచారం అందుకున్న గన్నేరువరం, ఎల్ఎండీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

2 లో..



## తుపాకీతో సంచరిస్తున్న ఇద్దరు అరెస్టు

- ఆయుధాలు బులెట్లు స్వాధీనం




**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** తుపాకులతో సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసిన ఘటన కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఆదివారం చోటుచేసుకుంది.

16లో...

## బాల్యం దేవుడిచ్చిన వరం

నేడు బాలల దినోత్సవం

నేటి బాలల చేతుల్లోనే దేశ భవితవ్యం

చాచా నెహ్రూ స్ఫూర్తితో వేడుకలు

1957నుంచి బాలల దినోత్సవం

అమలు కానీ బాలకార్మికుల హక్కులు

**రామగిరి, నవంబర్13, ప్రభాతవార్త:** ప్రతి బాలుడికి దేవుడిచ్చిన వరం బాల్యం. దానికి భరోసా బాలల దినోత్సవం అభం శుభం ఎరుగని అమాయకత్వం, అసూయ ఈర్ష్యా ద్వేషం ఎరుగని మనస్సు, కల్లాకపటం తెలియని వయస్సు, ఆ వయస్సులో పిల్లలు పూలతోటలోని మొగ్గలాంటి వారు.



9లో...

# పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు

మొదటి పేజీ తరువాయి...

అంతేకాకుండా ఈ ప్రాంతం నుండి గల్ఫ్, తదితర దేశాలకు ఎక్కువగా వెళ్లుతుంటారు. దీంతో ఈ ప్రాంతం అభివృద్ధిలో కొంత ముందంజలో ఉన్నదని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలలో అపార్ట్‌మెంట్లు, నూతన భవన నిర్మాణాలు ఎక్కువ మొత్తంలో చేపడుతున్నారు. అంతే కాకుండా ధర్మపురి, రాయికల్ ప్రాంతాలలో నూతన భవణాలు నిర్మాణాలు ఎక్కువగానే చేపడుతున్నారు. కాగా అయా ప్రాంతాలలో అపార్ట్‌మెంట్ల నిర్మాణాలు చేపడుతుండగా అందులో కొన్ని అపార్ట్‌మెంట్లు అనుమతులకై వరంగల్, హైద్రాబాద్‌లలో దరఖాస్తు చేసి అనుమతులు రాక ముందే నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నారు. అంతే కాకుండా కొన్ని ప్రాంతాలలో అపార్ట్‌మెంట్ల, భవన నిర్మాణ అనుమతులు పొంది ఆ అనుమతి పత్రాలలో ఒక రకం అనుమతులు ఉంటే వీరు చేపట్టే నిర్మాణాలు మరో రకంగా ఉంటున్నాయి. ఫిర్యాదులు చేసినప్పటికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటలేరని పలువురు అరోపిస్తున్నారు. అంతే కాకుండా సెట్ బ్యాంక్ వెల్లకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకున్నా కమర్షిల్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపడుతున్నారు. నూతన నిర్మాణాలు చేపడితే సేట్ బ్యాక్ వేల్లాల్సి వస్తుందని జిల్లాలో కొన్ని ప్రాంతాలలో పాత గోడలు కూల్చకుండానే లోపలి సైడ్ అ పాత గోడ పక్కనే కొత్త గా భవణా నిర్మణాలు అనేక ప్రాంతాలలో చేపడుతున్నట్లు సమాచారం.అయిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా జగిత్యాలలోని కృష్ణనగర్, అరవింద్‌నగర్, విద్యానగర్, బైపాస్ రోడ్డు, టవర్‌సర్కిల్, పురాణిపేట్, కిలాగడ్డ తదితర ప్రాంతాలతో పాటు, మెట్‌పల్లి, కోరుట్ల, ధర్మపురి, రాయికల్ ప్రాంతాలలో భవన, అపార్ట్‌మెంట్ నిర్మాణాలు నిబంధనలకు విరుద్దంగా నిర్మిస్తున్నట్లు పలువురు అరోపిస్తున్నారు. ఈ నిర్మాణాల విషయమై ఎవరైన ఫిర్యాదు చేస్తే అధికారులు పైరవి లేని వాటిని సామాన్యులవి కూల్చి, నాయకులవి, పైరెవి ఉన్న వాటిని కూల్చడం లేదని పలువురు అరోపిస్తున్నారు. ఇట్టి నిర్మాణాలను ధళారులు, అయా వార్డుల కొందరు కౌన్సిలర్స్ ప్రమేయంతోనే ఈ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు సమాచారం. కొన్ని ప్రాంతాలలో అధికారులు వెళ్లి విచారణ చేపట్టగా




ప్రజాప్రతినిధుల ఫోన్ కాల్స్ రాగానే వెనుదిరిగి వెళ్లాల్సి వస్తుందని సంభందిత అధికారులు భాహటంగానే చెబుతున్నారు. దీంతో సేట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్నా నిర్మాణాలతో రోడ్ల ఇరుక ఉండి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో భవణనిర్మాణాలు అనుమతులు రెండు అంతస్తులని తీసుకొని నాలుగు అంతస్తుల నిర్మాణాలు చేపట్టడంతో మున్సిపల్ ఆదాయానికి ఎంతగానో గండి పడుతుంది. ఈ అక్రమ నిర్మణాలు చేపడుతున్న భవనాల యజమానులు దళారుల అధ్వర్యంలో అధికారులకు డబ్బులు ముట్టచెప్పడంతోనే సెట్ బ్యాక్ లేకుండా, అనుమతులు లేని భవనాలు నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు సెట్ బ్యాక్ ,అనుమతులు లేకుండా అపార్ట్‌మెంట్లు, భవననిర్మణాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, వరంగల్, హైద్రాబాద్‌లలో సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే రసమయిపై దాడి

**ఆందోళనకారులపై లాఠీచార్జీ..:** ఎమ్మెల్యే రసమయిని అడ్డుకునేందుకు యత్నించిన ఆందోళనకారులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఆందోళనకారులను చెందరగొట్టారు. దాడికి కారణమైన నాయకులను అదుపులోకి తీసుకుని ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇంతలో ఎమ్మెల్యే రసమయిపై దాడి విషయం తెలుసుకున్న సిపి సత్యనారాయణ వెంటనే ఎల్ఎండీ ఠాణాకు చేరుకున్నారు.

**టిఆర్ఎస్ నేతల ఆందోళన..:** ఎమ్మెల్యే రసమయిపై దాడి సమాచారం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు భారీగా ఎల్ఎండీ ఠాణాకు చేరుకున్నారు. దాడి చేసిన కాంగ్రెస్, బిజెపి నాయకులను కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. కాంగ్రెస్, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అప్పటికే అక్కడకు చేరుకున్న సిపి, పోలీస్ అధికారులు టిఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతూ ఆందోళన విరమించాలని సూచించారు. గన్నేరువరంలో తనపై జరిగిన దాడి గురించి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మాజీ ఎంపి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులపై ఫిర్యాదు చేశారు. అనంతరం రసమయి





మాట్లాడుతూ... కుట్రపూరితంగానే కాంగ్రెస్, బిజెపి నాయకులు తనపై దాడి చేశారని ఆరోపించారు. తనను చంపాలని చూశారని తెలిపారు. సిఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని, దీనిని ఓర్వలేకనే కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒక్కటై తనపై దాడికి దిగారని ఆరోపించారు. గన్నేరువరం రోడ్డు అంశం పేరుతో తమను అప్రతిష్టపాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రణాళికసంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ... రసమయి ప్రజా నాయకుడు అన్నారు. ఆయన పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడులేని విధంగా అభివృద్ధి చేశారన్నారు. కాళాకారునిగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన రసమయిపై దాడి చేయడం నీచమైన చర్య అని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్, బిజెపి నాయకులు ఇలా దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. దాడికి కారణమైనవారిని కఠినంగా శిక్షించాలని సిపి సత్యనారాయణను కోరారు. అనంతరం సిపి మాట్లాడుతూ... ఎమ్మెల్యేపై దాడికి యత్నించిన ఆందోళనకారులను ఇప్పటికై అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.

# ప్రధాని సభ విజయవంతంలో కీలక పాత్రపోషించిన సునీల్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

ప్రధానమంత్రి కార్యక్రమం ఖరారైన నాటినుండి మంథని నియోజకవర్గంలోని మంథని, కాటారంతో పాటు పలు మండలాల్లో కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి ప్రధాని మోదీ సభను విజయవంతం చేయటంలో మంథని ప్రాంతం ప్రత్యేకత సాదించాలనే పట్టుదలతో సునీల్‌రెడ్డి ప్రధాని మోదీ సభ విజయవంతంలో తనవంతు పాత్ర పోషించారు. మంథని నియోజకవర్గానికి పక్కనే ఉన్న రామగుండం నియోజకవర్గం కావటంతో పాటు ఎక్కువమంది రైతులు మంథని నియోజకవర్గంలో ఉండటంతో ఎరువుల కర్మాగారం అవసరం ప్రతి ఒక్క రైతుకు ఉంటుందని రైతులకు అవగాహన కల్పించటంతోపాటు రైతులను అధిక సంఖ్యలో ప్రధాని సభకు తరలించటంలో సునిల్‌రెడ్డి విజయం సాధించాడు. అదేవిధంగా రామగుండం సభకు ప్రధాని వచ్చిన సందర్బంగా చందుపట్ల సునిల్‌రెడ్డితో ప్రధాని ప్రత్యేకంగా మాట్లాడటం కూడ మంథని ప్రాంతంలో చర్చనీయాంశమైంది. ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయటంతో తనవంతుగా క్రీయాశాలక పాత్ర పోషించిన చందుపట్ల సునిల్‌రెడ్డి బిజెపి అధిష్టానం ద్వార అభినందనలు అందుకున్నాడు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు రైతులు ప్రధాని సభకు తరలివెళ్లటంతో నియోజకవర్గంలో భారతీ జనతాపార్టీ తన సత్తాచాటుకున్నట్లైంది. రాబోయే రోజుల్లో ఇదే ఉత్సాహంతో బిజెపి మరింత ముందుకు వెళ్లటానికి సమాయాత్తం అవతుందనటంలో సందేహం లేదు.

# ప్రధాని సభ విజయవంతంలో కీలక పాత్రపోషించిన సునీల్‌రెడ్డి

## - మంథని నియోజకవర్గం నుండి పదివేల మంది తరలింపు



**మంథని - ప్రభాతవార్త:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని జాతికి అంకితం చేయటానికి శనివారం గోదావరిఖని వచ్చిన సందర్బంగా జరిగిన బహిరంగ సభకు మంథని నియోజకర్గం నుండి దాదాపు 10వేల మంది బిజెపికార్యకర్తలను రైతుల తరలించి ప్రదాని బహిరంగ సభ విజయవంతంలలో బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి కీలక పాత్ర పోషించాడు. ప్రధానమంత్రి కార్యక్రమం ఖరారైన నాటినుండి మంథని నియోజకవర్గంలోని మంథని, కాటారంతో పాటు పలు మండలాల్లో కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి ప్రధాని మోదీ సభను విజయవంతం చేయటంలో మంథని ప్రాంతం ప్రత్యేకత సాదించాలనే పట్టుదలతో సునీల్‌రెడ్డి ప్రధాని మోదీ సభ విజయవంతంలో తనవంతు పాత్ర పోషించారు. మంథని నియోజకవర్గానికి పక్కనే ఉన్న రామగుండం నియోజకవర్గం కావటంతో పాటు ఎక్కువమంది రైతులు మంథని నియోజకవర్గంలో ఉండటంతో ఎరువుల కర్మాగారం అవసరం ప్రతి ఒక్క రైతుకు ఉంటుందని రైతులకు అవగాహన కల్పించటంతోపాటు రైతులను అధిక సంఖ్యలో ప్రధాని సభకు తరలించటంలో సునిల్‌రెడ్డి విజయం సాధించాడు. అదేవిధంగా రామగుండం సభకు ప్రధాని వచ్చిన సందర్బంగా చందుపట్ల సునిల్‌రెడ్డితో ప్రధాని ప్రత్యేకంగా మాట్లాడటం కూడ మంథని ప్రాంతంలో చర్చనీయాంశమైంది. ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయటంతో తనవంతుగా క్రీయాశాలక పాత్ర పోషించిన చందుపట్ల సునిల్‌రెడ్డి బిజెపి అధిష్టానం ద్వార అభినందనలు అందుకున్నాడు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు రైతులు ప్రధాని సభకు తరలివెళ్లటంతో నియోజకవర్గంలో భారతీ జనతాపార్టీ తన సత్తాచాటుకున్నట్లైంది. రాబోయే రోజుల్లో ఇదే ఉత్సాహంతో బిజెపి మరింత ముందుకు వెళ్లటానికి సమాయాత్తం అవతుందనటంలో సందేహం లేదు.

# జిల్లాకు మెడికల్ కాలేజీ వరం

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్



గిరిజనులు అత్యదికంగా నివసించే ఈ ప్రాంతంలో మెడికల్ కళాశాల నిర్మించడం ఒక వరమని నిరుపేదలకు ఎంతో ఉపయోగ కరమని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. అదివారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో పర్యటించి 560 కోట్లతో నిర్మిస్తున్న వైద్యకళాశాల పనులను అలాగే 62కోట్ల 20లక్షలతో నిర్మిస్తున్న సమీకృత జిల్లా అదికారుల భవన సము దాయాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి మంత్రి పర్యటించారు. ఈసందర్బంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అంతర్బాంగా ఉన్న మహబూబాబాద్ జిల్లాగా ఏర్పడటంతో అబివృద్ధి వేగంగా పెరిగిదన్నారు.మెడికల్ కళాశాల కలెక్టర్ కార్యాలయం గ్రంథాలయ భవనం వంటి అభివృద్ధివేగవంతగా జరిగిందన్నారు.గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఎంతో కాలంగా పోడు వ్యవసాయం చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్న గిరిజనరైతులకు అటవి హక్కుల పట్టాలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా జిల్లాకు వచ్చి అందజేయ నున్నారని తెలిపారు.ఇకపై తమ భూములకు శాశ్వతి యజమానులుగా మారనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిచైర్మన్ అంగోత్ బిందు, యంపి కవిత, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, రోడ్లుభవనాలు సూపర్‌డెంట్ ఇంజినీర్ నాగేందర్‌రావు, ఈఈ తానేశ్వర్,డిఇరాజేందర్, ఎలక్ట్రిసిటి ఎస్సీ నరేష్ పాల్గోన్నారు.

# పద్మశాలీలకు ఈ ప్రభుత్వంలో ప్రాధాన్యత కల్పించాలి



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటి కార్యవర్గంలో చొప్పదండి మండలంలో అత్యధిక మేజారిటి జనాబా ఉన్నపద్మశాలి వర్గానికి కనీసం మార్కెట్ కమిటి కార్యవర్గంలో ఒక్కడైరెక్టర్ పదవి కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటని పద్మశాలి జాగృతి సమితి ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కొండ గంగయ్య పేర్కొన్నారు. మండలంలో అధికార పక్షంలో ఉన్న పద్మశవాలి ముద్దు బిడ్డలకు పార్టీకి చేదోడు వాదోడుగా పని చేసినప్పఇటకి ప్రచారంలో వాడుకుని వారి ఓట్లు జయించి అధికారంలోకి వచ్చాక వాళ్లని అనగా దొక్కుతున్నారని అన్నారు. కేవలం ప్రచార ఆర్భాటాలకు మాత్రమే పద్మశాలీలకు చేనేత పరిశ్రమ అభివృద్ధి చేస్తున్నామని చెప్తూ నిజానికి అటువంటి కార్యక్రమాలు ఎక్కడ కనబడితే లేవని ఈ మార్కెట్ కమిటికార్యవర్గ నియామకమే నిదర్శనమని అన్నారు. మేము ఏ కులవర్గానికి వ్యతిరేకం కాదనిఅన్ని వర్గాలను సమానంగా చూస్తూమా వర్గానికి కూడా ప్రాతినిధ్యం ఇచ్చి ఉండే బావుండేదని ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశాలి బిడ్డలు ఇకనైన మేల్కోని మనకు జరుగుతున్న ఘోరమైన అవమానాన్ని గుర్తించి పద్మశాలీలు ఏకమై పోరాడాలని కోరారు. ఈకార్య క్రమంలో కొక్కుల రామ్మో హన్, మారంపల్లి నాగ భూ షణం, సిరిపురం భాస్కర్, ఆనుమల్ల కనుకయ్య, మచ్చ రమేష్, కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, సిరిపురం రవి, గుండేటి వెంకటరమణ, చెట్టిపల్లి కిషన్, తదితరులు పాల్గోన్నారు.

# నేరాలు-దారుణాలు

## షార్ట్ సర్క్యూట్‌తో పశుగ్రాసం దగ్ధం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని చాకుంట గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో పశు గ్రాసం దగ్ధమైంది. ఈ మేరకు చాకుంట గ్రామానికి చెందిన నాగపురి శ్రీనివాస్ ట్రాక్టర్‌లో పశుగ్రాసాన్ని తీసుకుని వెళ్తుండగా విద్యుత్ వైర్లు అంటుకుని గడ్డిపై మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ నుండి మంటలు బారీగా ఎగిసిపడ్డాయి. చొప్పదండి ఫైర్‌స్టెషన్‌కు సమాచారాన్ని అందించడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అర్పివేశారు. పశుగ్రాసం పూర్తిగా దగ్ధం కాగా ట్రాక్టరు టైర్లు అంటుకుని నష్టం జరిగింది. సుమారు యాభైవేలకు పైగా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయంఅందించాలని కోరారు.

## ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై దాడి అనుమానుషం

కోనరావుపేట,ప్రభాతవార్త

మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై దాడి అనుమానుషమని తెలంగాణ సంస్కృతిక కళాకారుడు డాక్టర్ ప్రకాష్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గన్నెవరం మండలంలో అభివృద్ధి పనులకు వెళ్లిన ఎమ్మెల్యే పై కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా దాడి చేయడం సరికాదన్నారు.దళిత ఎమ్మెల్యే కావడం, నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని, భవిష్యతు ఇలాంటి దాడులు జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతమన్నారు. అదేవిధంగా దాడి చేసిన వ్యక్తులను గుర్తించి, వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ప్రకాష్ డిమాండ్ చేశారు.

## మండలంలో ఎక్సైజ్ అధికారుల దాడులను ఇద్దరిపై కేసు నమోదు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు తిమ్మాపూర్‌లో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. మండల కేంద్రానికి చెందిన రంగు రాజేంధర్ కిరాణం షాపులో నాటు సారా తయారీకి సంబంధించిన బెల్లం, పటిక నిలువలు ఉన్నాయన్న పక్కా సమాచారం మేరకు ఎక్సైజ్ సిఐ రాధ ఆధ్వర్యంలో కిరాణం షాపుపై దాడులు నిర్వహించారు. ఇట్టి దాడుల్లో 80కిలోల బెల్లం, 20కిలోల పటికను స్వాధీనం చేసుకుని రంగు రాజేంధర్‌పై కేసు నమోదు చేసారు. అలాగే తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సూర్‌సింగ్ నాటు సారా తయారు చేయగా అతని వద్ద నుంచి ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని నూరుసింగ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలో నాటు సారా తయారీకి సంబంధించిన బెల్లం, పటిక కిరాణషాప్‌లో నాటుసారా తయారీదారులకు అమ్మితే నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా మండలాల తహసీల్దార్‌ల ఎదుట బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. ఇట్టి దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు మజీద్, సమ్మయ్య, సిబ్బంది రామచందర్, రవి, ఆప్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుల ఆర్థిక సహాయం

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని రాంచంద్రపూర్ గ్రామానికి చెందిన నల్ల వెంకటరమణ ఇటీవల హన్మకొండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతని బాల్య మిత్రులు 68 వేల రూపాయలను నగదు రూపంలోఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాడ ప్రసున, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి స్నేహితులు తదితరులు పాల్గోన్నారు.

## ముదిరాజ్ సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా జెట్టి సతీష్

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలోని ముదిరాజ్ కులస్థులు ఎన్నికలను ఆదివారం ఎన్నికల అధికారి మోరే శ్రీనివాస్ ఎన్నికలను నిర్వహించి కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రెసిడెంట్గా కనుకట్ల స్వామి,వైస్ ప్రెసిడెంట్‌గా జెట్టి సతీష్,కార్యదర్శి డైరెక్టరుగా కే.నర్సింగ్ రాజయ్య, శ్రీనివాస్,శైలేంద్రలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ముదిరాజ్ సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జెట్టి సతీష్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,జూలపల్లి ఎంపీపీ కనుకుట్ల రమాదేవి,కాల్వశ్రీరాంపూర్ జడ్పిటిసి వగల తిరుపతిరెడ్డి,టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెట్టి సతీష్ మాట్లాడుతూ సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకంతో నాకి పదవి కల్పించిన ముదిరాజ్ కులస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో 25వ వార్షికోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త :



చొప్పదండి పట్టణంలోనిసాయిబాబా ఆలయంలో 25వవార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు, పల్లకిసేవా, సత్సంగ్ భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మెన్‌గుర్రంహన్మంతరెడ్డి, దూస రాము, కొత్తపల్లి శ్రీనివాస్, చిలుకునూరి లక్ష్మిరాజం, కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు, దూస లక్ష్మినర్సయ్య, మామిడాల వెంకటాద్రి, తాటిపెల్లి అంజయ్య, అనుకాల మోహన్, అర్చకులు శ్యాం తదితరులు పాల్గోన్నారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తన మానవత్వాన్ని చాటుకున్నారు. అడవీ శ్రీరాంపూర్‌కు చెందిన పోలం రమేష్ రాధా ఇద్దరు భార్య భర్తలు ద్విచక్రవాహనంపై మంథని నుంచి అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి వస్తుండగా గుంటూరు గుడిసెల అటవీ ప్రాంతం వద్ద ప్రమాదవశాత్తు కింద పడగా కాలికి గాయం అయ్యింది. అదే దారి గుండా వస్తున్న అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గమనించిన గాయపడిన వారిని తన కారులో ఎక్కించుకొని అడవీ శ్రీరాంపూర్‌కు తరలించి డాక్టర్‌చే వైద్యం అందించారు.

## యాదవ కార్పొరేషన్ ఏకైక లక్ష్యం

### ఎస్ఎంటిను పునరుద్దరించాలి

### యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు రాములు యాదవ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




యాదవ కులంలోని గొల్లకురుమల లోని నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో యాదవ కార్పొరేషన్ కోసం పాదయాత్ర చేపట్టామని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ అన్నారు.ఆదివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాదయాత్ర ప్రోగ్రాం సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ యాదవ కార్పొరేషన్ ఏర్పాటే తమ లక్ష్యమన్నారు.గొల్లకురుమల్లోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు కార్పొరేషన్‌తో పాటు అందిస్తుందన్నారు.విదేశీ విద్యను ఆశించే ఎందరో గొల్లకురుమలకు ఈ కార్పొరేషన్ సహకారం అందిస్తుందన్నారు.తెలంగాణ ఉద్యమంలో గొల్ల కురుమల పాత్ర గొప్పదని ఆ దిశలోనే సిఎం కెసిఆర్ గొల్ల కురుమల పాత్ర గొప్పదని ఆ దిశలోనే సిఎం కెసిఆర్ గొల్లకురుమలకు ప్రాతినిధ్యం కల్పిస్తుందన్నారు.అదే దిశలో ముఖ్యమంత్రి కెసిఆర్ 5గురికి ఎమ్మెల్యేలు,ఒక ఎమ్మెల్సీ,ఒక రాజ్యసభలో ప్రాతినిధ్యం కల్పించారన్నారు.కానీ ఇంత మాత్రానికే తెరాస ప్రభుత్వానికి వత్తాసు కాదని ఇతర పార్టీలకు వ్యతిరేకం కాదన్నారు.యాదవ కార్పొరేషన్ ఏర్పాటు తమ ఏకైక లక్ష్యమని అలాగే 1956 నుండి 1970 వరకు యాదవులకై ఉన్న సెమిన్యూడ్ ట్రైప్(అర్థ సంచార జాతుల) రిజర్వేషన్లు పునరుద్ధరించాలని లక్ష్యంగా ఈ నెల 20 నుంచి కొండగట్టు నుంచి పాదయాత్రను చేపడుతున్నామని రాములు యాదవ్ పేర్కొన్నారు.రాష్ట్రంలోని 33 జిల్లాలో చేపట్టే ఈ యాదవ మహా పాదయాత్రను విజయవంతం చేయడానికి జగిత్యాల జిల్లాలోని గొల్ల కురుమలందరు సహకరించాలని రాములు యాదవ్ కోరారు.ఆయన వెంట జిల్లాలోని యాదవ సంఘ మండల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు ఎమ్మెల్యే క్షమాపన చెప్పాలి

## -బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం

మానకొండూర్,ప్రభాతవార్త :

మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాత్రికేయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం మాట్లాడుతూ...గన్నేరువరం మండల కేంద్రంలో దినపత్రికలో పనిచేస్తున్న పాత్రికేయుని పై మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసభ్య పదజాలంతో దూషించి బెదిరిపులకు పాల్పడి, తాను పనిచేస్తున్న పత్రిక నుండి తనను



తొలగించడం హేయమైన చర్యఅన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించే మీడియా వ్యవస్థపై మీడియా ప్రతినిధులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం అంటే ప్రజాస్వామ్యాన్ని అప హాస్యం చేయడమే అన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి పాత్రికేయులపై ఎమ్మెల్యే దురుసుగా ప్రవర్తించడం నీచమైన చర్య అన్నారు. పాత్రికేయ మిత్రులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలు అభివృద్ధి గురించి ప్రశ్నిస్తారు, ప్రశ్నించిన మాత్రాన ప్రజలను దుర్భాషలాడడం సరైనది కాదన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ అధ్యక్షులు బోనగిరి ప్రభాకర్, అసెంబ్లీ కార్యదర్శి మాతంగి మల్లేశం, కోశాధికారి ఏగోళ్ళ వెంకన్నగౌడ్, మానకొండూర్ మండల కన్వీనర్ దాసరి కొమురయ్య, ఉటూర్ సెక్టార్ అధ్యక్షులు కొమ్మగల్ల సాయికృష్ణ, శంకరపట్నం మండల కన్వీనర్ దేవునూరి భాస్కర్, పచ్చునూర్ సెక్టార్ అధ్యక్షులు రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీదేవి అమ్మవారికి వెండి ఆభరణాలు బహుకరణ

మంథని - ప్రభాతవార్త



పట్టణ శివారులోని గోదావరినదీ తీరంలోని శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయంలోని పార్వతీదేవి అమ్మవారి విగ్రహానికి మంథని పట్టణానికి చెందిన భక్తురాలు బండారి సునిత ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారికి రూ.50వేల విలుచేసే వెండి అభరణాలను ఆదివారం దేవాలయం చైర్మన్ మేడగోని రాజమౌళిగౌడ్‌కు అందించారు. దాదాపు 50మంది మహిళా భక్తులు విరాళంగా జమచేసిన డబ్బులతో అమ్మవారికి వెండి ఒడ్డానం, బంగారు పుస్తె మట్టెలు, ముక్కుపుడకతో పాటు పలు వెండి సామాగ్రిని అందించారు.

## తెలంగాణ ఉద్యమకారుడు మాజీ సర్పంచ్ మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలంలోని ఖాదర్ గూడెం గ్రామ మాజీ సర్పంచ్, తెలంగాణ ఉద్యమకారుడు సాయవేని సదానందం అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజాము మృతి చెందాడు. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి టీఆర్ఎస్ పార్టీ లో క్రియాశీలక పాత్ర పోషించి, ఖాదరగూడెం లో 2006నుండి 2013 వరకు ఉప సర్పంచ్ గా 2013నుండి 2018 సంవత్సరం వరకు గ్రామ సర్పంచిగా ప్రజలకు సేవలు అందించారు. గ్రామ సర్పంచ్ గా సదానందం ప్రతిక్షణం గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం, టీఆర్ఎస్ పార్టీ కోసం కృషి చేశారు. గ్రామంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన మృతుడు సదానందం ముందుండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేవాడని అలాంటి ప్రజా నాయకుడు సదానందం అనారోగ్యంతో మృతి చెందడం పట్ల గ్రామ ప్రజలు మృతదేహాన్ని చూసి కంటతడి పెట్టారు.

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షునిగా రాములు

కోరుట్ల, ప్రభాతవార్త



కార్మిక వర్గా సంక్షేమం హక్కుల సాధన కోసం, నిరంతరం ఉద్యమనేత, కార్మిక సంఘాల రథసారధి, క్రామేడ్ సుతారి రాములు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షునిగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏఐటీయూసీ జిల్లా మూడవ మహాసభ కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి.ప్రభాకర్‌భవన్‌లో జరిగిన సభలో జిల్లా నూతన కమిటీ అధ్యక్షునిగా రాములు, ఉపాధ్యక్షురాలిగా మేకల సాయిశ్వరి, కొక్కుల శాంత, ప్రధాన కార్యదర్శి ఎండి.ముక్రం, సహాయ కార్యదర్శిగా రాంబాబు, ఉస్మాన్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎండి.రజియా, కిష్టయ్య, దశరథం, హన్మంత్, మదురిమ, ప్రసాద , రవి, ఐలయ్య, చంద్రయ్య, మమత, దయావతి, రాధలు ఎన్నికయ్యారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన జీవీఆర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూర్ మండలంలోని ఖాదరగూడెం గ్రామ మాజీ సర్పంచ్, టీఆర్ఎస్ ఉద్యమ కారుడు సాదవేని సదానందం అనారోగ్యంతో చికిత్స పొందుగూ ఆదివారం మృతి చెందారు. సుడా చైర్మన్ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రమకృష్ణారావు, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాజీ సర్పంచ్ మృతదేహానికి పూలమాల వేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ తాళ్ళపల్లి శేఖర్‌గౌడ్, మానకొండూర్ సర్పంచ్ రోడ్డ పృధ్విరాజ్, ఎంపీటీసీ లు ఉండింటి సులోచన-శ్యామ్సు న్, పిట్టల కవిత-మదు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆరాచక పాలన నడుస్తుంది

### వైయస్ షర్మిల

ఎలిగేడు,ప్రభాతవార్త :

నీళ్ల నిధులు నియామకాలు పేరు చెప్పి తెలంగాణ సాధించిన రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల అన్నారు. ఆదివారం జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి, కాచాపూర్, కుమ్మరికుంట గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అభిమానం చూస్తుంటే వైయస్ రాజశేఖర్‌రెడ్డి బ్రతికే ఉన్నట్లు అనిపిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నియామకాలు లేక ఎంతోమంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకున్న కేసీఆర్ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం ఏ వర్గానికి న్యాయం జరగడంలేదని ఈ వర్గం సంతోషంగా లేరని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాజయ్య యాదవ్, చిలుక ఆనంద్‌లతో పాటు రాష్ట్ర జిల్లా నాయకులు,వైయస్సార్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

## కుటుంబ పోషణ భారంగా మారింది ప్రతి నెల పెన్షన్ అందించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంతో పాటూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన దివ్యాంగులు తమకు రావాల్సి న పెన్షన్‌లు అందించాలని కోరుతూ స్థానిక జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రతి నెల రావాల్సి న పెన్షన్ రాకపోవడంతో పూటగడవని పరిస్థితి ఏర్పడి రోడ్డున పడాల్సి న అవసరం ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు రావాల్సి న పెన్షన్ డబ్బులు అందించేలా చూడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాదాసు ప్రవీణ్, కార్యదర్శి పుల్లూరి రాజేష్, వీజేఏసీ జిల్లా కన్వీనర్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

**దివా ్యంగుల కమిటీ ఏర్పాటు**

కోరుట్ల పట్టణ, మండల దివ్యాంగుల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షులుగా లంకదాసరి దేవదాసు, కార్యదర్శిగా చెట్‌పల్లి ఓ ంప్రకాష్, డివిజన్ అధ్యక్షులుగా వొఆ్నల శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులుగా దర్శనాల చంద్రయ్యలు ఎన్నికయ్యారు.

## వైభవంగా ప్రారంభమైన బ్రహ్మంగారి దేవాలయం వార్షికోత్స వేడుకలు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీ పోతు లూరి వీరబ్రహ్మంగారి దేవాల యం ప్రథమ వార్షికోత్స వ వేడుకలను ఆది వారం విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో వైభవంగా ప్రారం భించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకల్లో తొలిరోజు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 24గంటల పాటు ఏక్కాహాం భజన కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం బ్రహ్మంగారి దేవాలయంలో ప్రత్యక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార య్రక్రమాన్ని చేపట్ట నున్నట్లు దేవాలయం కమిటి చైర్మన్ గర్రెపల్లి సత య్రనారాయణ, ప్రధానకార్యదర్శి మోదుపురం విజయ్‌కుమార్ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లోకపేట గ్రామానికి చెందిన తిర్రి పాపయ్యగౌడ్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబం కావడంతో సన్ని హితుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఏ గోల కుమార్‌గౌడ్,చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సదయ్యగౌడ్ ఆదివారం పుత్రుడి కుటుంబాన్ని పరామర్శించి బియ్యంతో పాటు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో భూషణవేణి రాజగౌడ్,గుర్రం శ్రీనివాస్ గౌడ్, భూషణవేని సత్తయ్యగౌడ్,కందుల సత్తయ్యగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, కొండయ్యగౌడ్, రమాకాంత్‌గౌడ్, తీర్రి సంపత్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్లు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధియే సిఎం కెసిఆర్ లక్ష్యం

### జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సిఎం కెసిఆర్ పని చేస్తున్నాడని జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇటీవల నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషను (గోపా) సభ్యులను జగిత్యాల జెడ్పి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అభినందించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జెడ్పి క్యాంపు



కార్యాలయంలో మర్యాదపూర్వకంగా గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్(గోపా) సభ్యులు జెడ్పి చైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్య వర్గానికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోపా అధ్యక్షుడు దుర్గపు రవీంధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్యగౌడ్, కోశాధి కారి గుర్రం సత్యనా రాయణ గౌడ్, ఉపాధ్యాక్షులు బాలుసాని సత్తయ్య గౌడ్, దుర్గపు శ్రీనివాస్‌గౌడ్, ఆర్గ నైజింగ్ సెక్రటరీ కొత్తకొండ ధీరజ్ గౌడ్, గొల్లపల్లి రాజుగౌడ్ సంయుక్త కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు, నేరెళ్ల కిరణ్‌గౌడ్, బుర్ర కిరణ్‌గౌడ్, బుర్ర శేఖర్‌గౌడ్, ఎనగంటి సతీష్‌గౌడ్, కైరి అజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

# గొల్లపల్లి నూతన మార్కెట్ చైర్మన్‌గా హన్మండ్లు నియామకం

### సన్మానించిన బానాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పరిది లోని దట్నూర్ గ్రామం లోని కాంపెల్లి హన్మండ్లు గొల్లపల్లి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియ మితుల య్యారు. ఈ సంద ర్బంగా ఆదివారం భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. మార్కెట్ చైర్మన్ హన్మండ్లు మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలను మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్ ద పీపుల్ ఫౌండేషన్ ఉపాధ్యాక్షుడు కుంటాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు పౌష్టకాహారం అందజేత

*రామగిరి, నవంబర్13, ప్రభాతవార్త*



మండలం లోని కాంగ్రేస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు పౌష్టకాహారం ఆది వారం ఉదయం రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంకు చెందిన మంథని కాంగ్రేస్ బ్లాక్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, మండల అధ్యక్షులు తోట చంద్రయ్య, పన్నూరు ఎంపిటీసీ చిందం మహేష్ ఆధ్వర్యంలో అందజేశారు. వివరాల్లోకి వేళ్ళితే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నియోకవర్గంలోని నిరుద్యోగ యువతి యువకులను పోలీస్ ఉద్యోగులుగా తీర్చిదిద్దేందుకు తన తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ క్రీశే. దుద్దిళ్ళ శ్రీపాదరావు 23వ వర్ధంతిని పురస్కరించుకొని గత ఏప్రిల్ 15న ఉచిత కోచింగ్ సెంటర్‌ను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభించారు. అయ్యితే ఈ కోచింగ్ సెంటర్ నిర్వహణలో పాల్గొన్ని నియమకాల్లో భాగంగా నిర్వహించిన పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు మళ్ళీ ఉచితంగా శరీరక దారుణ్య శిక్షణను ఇస్తున్నారు. అయితే ఈ క్రమంలో ఆదివారం ఉదయం సెంటీనరీకాలనీలో రాణిరుద్రమదేవి క్రీడా ప్రాగణంలో ఉచితంగా శరీరక దారుణ్య శిక్షణను తీసుకున్న పలువురు అభ్యర్థులకు టిఫిన్, పాలు, గుడ్లు, పౌష్టకాహారంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు కొప్పుల గణపతి, కాట సత్యం, లల్లు, ముస్త్యాల శ్రీనివాస్, కండె పోషం, తదితరులున్నారు.

# ఘనంగా శ్రీసత్యసాయి జన్మదిన వేడుకలు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

స్థానిక శివవీధిలోని శ్రీసత్యసాయి మందిరంలో స్వామి వారి 197వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోని వివిధ సత్సంగం సభ్యులతో శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి శనివారం సాయంత్రం 6 గంటలకు ఆఖండ భజన జరిగింది. భక్తులకు 24 గంటల పాటు టీ, టిఫిన్, భోజనాలు ఏర్పాటు చేశారు. భజన పరులను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేంధర్, చిట్టు మల్లలక్ష్మి నారాయణ, కోటగిరి మహేంధర్, దశరథ రెడ్డి, అర్వపెల్లి ఆనంద్, మహంకాళి మహేష్, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, మహంకాళి మహేష్, మామిడాల చంద్రయ్య, ఎర్ర సత్తయ్య, మహిళా విభాగం సభ్యులు, గట్టు రాజేంధర్, గుడికందుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పోరేట్ వైద్యం

### రోగులు కవిత్వాసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలి
### ప్రభుత్వ పథకాలు అర్హులందరూ వినియోగించుకోవాలి
### ఎమ్మెల్సీ రమణ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*


రోగులు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలని, ఖరీదైన వైద్యం సామాన్యులకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ ఉచితంగా చేయడం అభినందనీయమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎల్. రమణ అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణంలోని పావని కంటి ఆసుపత్రి, ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 26 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ చేశారు. ఈ కార్యక్రమంలో రోగులకు ఉచిత మందులు, కంటి అద్దాలను ఎమ్మెల్సీ ఎల్ రమణ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అన్ని వర్గాల సహ కారంతో ఇప్పటి వరకు రూ. 10 వేలపైన కంటి శస్త్రచికిత్సలు చేయడం జరిగింద న్నారు. జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజి మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. 100 పైగా ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారన్నారు. 4గురు కంటి వైద్యులు సైతం అందుబాటులో ఉన్నారని, ప్రజలు వారి సేవలు ఉపయోగించు కోవాలని అన్నారు. శస్త్ర చికిత్స తర్వాత జాగ్రత్తలు పాటించడం ద్వారా మెరుగైన చూపు పొందే అవకాశం ఉందని వైద్యులు చెప్పిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రపంచంలో ఎక్కువ మంది అందులు, చూపు సమస్యలు ఉన్న వాళ్లు



మన దేశంలో అధికంగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా అందరికీ ఉచిత చికిత్సలు నిర్వహించారని పేర్కొన్నారు. నేడు మెడికల్ కాలేజి, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నాయకులు గట్టు సతీష్, భోగ ప్రవీణ్, రాజేంధర్‌రెడ్డి, నరసింహ రెడ్డి, అల్లే గంగసాగర్, క్యాదాసు నవీన్, ఓల్లెం మల్లేషం, నరేంధర్‌రావు, శ్రీరామ్, బిక్షపతి, విక్రమ్, దులూరి వంశీ, డా. విజయ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కలిసిన టీఆర్ఎస్ నాయకులు

*కోనరావుపేట,ప్రభాతవార్త*



వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిర్యాల ప్రభాకర్‌రావును టీఆర్ఎస్ మండల నాయ కులు మర్యాద పూర్వకంగా కలిశారు. కోనరావుపేట మండలం మామి డిపల్లికి చెందిన ఎంపీటీసీ మిర్యాల ప్రభాకర్‌రావు నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చెపట్టడంతో నిజామాబాద్‌కు చెందిన టీఆర్ఎస్ మండల నాయకుడు వంగపల్లి శ్రీనివాస్, మామిడిపల్లికి చెందిన కొక్కుల రాజు, జవ్వాజి రాములు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# అంజన్న సన్నిధిలో గీతాసింగ్ సందడి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవ స్థానంలో ప్రముఖ హాస్యనటి, కితకితలు ఫేం గీతాసింగ్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు ఆదివారం ఉదయం అంజన్న దర్శనం చేసుకున్నారు. వేద పండితులు గీతాసింగ్‌కు ప్రత్యేక దర్శనంతో విశేష పూజలు, వేద ఆశీర్వాదం చేసి స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. గీతాసింగ్‌తో భక్తులు సెల్ఫీ ఫోటోలు దిగడానికి పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ఆలయ డైరెక్టర్ లింగాగౌడ్, వేద పండితులు శ్రీమాన్ కపిల్ స్వామి, పవన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తరలిరావాలి

### టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుమాల రామనాథ్‌రెడ్డి

*కోనరావుపేట,ప్రభాతవార్త*

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తరలిరావాలని టీపీటీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి దుమాల రామనాథ్‌రెడ్డి పిలిపునిచ్చారు. ఆదివారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజీబీవీ, యుడియర్‌ఎస్‌లో కాంట్రాక్టర్ పద్దతితో పని చేస్తున్న బోధన సిబ్బందితో పాటు బోధనేతర సిబ్బందిని రెగ్యూలర్ ఉపాధ్యాయులుగా, ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల మాదిరి వేతనాలను చెల్లించాలని, రెగ్యూలరన ఉపాధ్యాయుల మాదిరిగా సెలవులు ఇవ్వాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి, తమ సానుకూల సమస్యలను వెంటనే నేరవేర్చాలనీ ఆయన కోరారు. ఈ నెల 15,16లలో రాష్ట్ర వ్యాప్తంగా టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన ప్రదర్శనలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమా వేశంలో టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు నూగూరి దేవేందర్, ఉపాధ్యాయులు కత్తెర దేవదాసు, గొంటి రవీందర్, సుల్తాన్ శ్రీనివాస్, సుద్దాల రవీందర్, శ్రీకాంత్, శ్రీధర్, శ్రీనివాస్, రమేష్‌లు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# వాల్మీకి బోయల ఎస్‌టి హోదా పునరుద్ధరణ రిలే

## దీక్షకు మద్దతు తెలిపిన జువ్వాడి నర్సింగరావు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



వాల్మీకి బోయల ఎస్‌టి హోదా పునరుద్ధరణకై జగిత్యాల ఆర్టీవో కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరసనకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు వాల్మీకి బోయసోదార సోదరిమనులకు మద్దతు తెలుపుతూ వారి సమస్యలను కాంగ్రెస్ పార్టీ అదిష్టానం దృష్టికి తీసుకువెళ్లి సమస్యపై పోరాడుతామని తెలిపారు.ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చని సిఎం కెసిఆర్ అని,మాటల ముఖ్యమంత్రే కానీ చేతల ముఖ్యమంత్రి కాదని విమర్శించారు.వాల్మీకి బోయలతో పాటు రజకులను కూడా హోదా కల్పిస్తామని నెరవేర్చలేదని రానున్న రోజులలో తెరాస ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయసంఘ అధ్యక్షులు చంద్ర శేఖర్ నర్స య్య,వాల్మీకి బోయసోదరి, సోదరులు పాల్గొన్నారు.

## పలువురు నేతల పరామర్శ

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి మిట్టపల్లి మార్కండేయ కుమారుడు సతీష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను సుల్తానాబాద్ జడ్పిటీసీ మినుపాల స్వరూపరాణిప్రకాశ్‌రావు, పెద్దపల్లి మాజీ ఎంపీపీ వేముల రామ్మూర్తి, మాజీ జెడ్పిటీసీ ఐల రమేష్, కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మెతుకు సత్యం, చొప్పదండి జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, పద్మశాలి సంఘం నాయకులు చీకట్ల మొండయ్య, వల్స నీలయ్య, ఆడెపు అంబదాస్, పెగడ పరుశరాములు, కుటుంబ సభ్యులు మిట్టపల్లి మురళి, శ్రీనివాస్, ప్రవీణ్, యుగంధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్స్ జిల్లా అధ్యక్షులుగా సలీం

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



వ్యవసాయ మార్కెట్ కమిటీ ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డ్స్ పెద్దపల్లి జిల్లా సమావేశం సుల్తానాబాద్ లోని స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకుందామని ముక్త కంఠంతో సమావేశంలో తీర్మాణం చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా 3వసారి అబ్దుల్ సలీం ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా బొల్లం మల్లేశం ధర్మారం, ప్రధాన కార్యదర్శిగా ముంజ సతీష్ పెద్దపల్లి, సహాయ కార్యదర్శిగా జడల శ్రీనివాస్ కమాన్‌పూర్, కోశాధికారిగా జూపాక కుమారస్వామి సుల్తానాబాద్, కార్యవర్గ సభ్యులుగా పెనుగొండ అంకుష్, దేగ శ్రీనివాస్, ఆషాడపు రాజయ్య, రాజ మునీందర్, పులి రజేష్, సంపత్‌రావు, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గౌరవ అధ్యక్షులు, ఎన్నికల అధికారి శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల నుండి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్‌క్లబ్ సభ్యులకు వాలీబాల్ కిట్ బహుకరణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలం లోని సాతారం గ్రామంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులకు మన నేస్తాం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు బొడ్డ రాజేష్ ఆదివారం వాలిబాల్ కిట్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 3సం.లుగా స్పోర్ట్స్ క్లబ్ ద్వారా వివిధ క్రీడల్లో రాణిస్తున్న యువకులకు ఎప్పటికప్పుడు అవసరమైన సామాగ్రిని అందించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులకు అన్ని వేళల్లో సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.మహేష్, ఎం.సతీష్, క్రీడాకారులు శివరాత్రి శ్రీకాంత్, ఆశోక్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## కేతిరి కుటుంబ సభ్యులను పరామర్శించిన బండ శ్రీనివాస్

హుజూరాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని జూపిక గ్రామానికి చెందిన హుజూరాబాద్ మాజీ శాసన సభ్యులు కేతిరి సాయిరెడ్డి సతీమణి పుష్పమాల ఇటీవల అనార్యోగంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించి కుటుంబ సబ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంగెం ఐలయ్య, జూపాక సర్పంచ్ గుగ్గిళ్ళ అంకూస్, ఉప సర్పంచ్ తాళ్ళపల్లి రాజేందర్, మాజీ ఎంపిటిసి కేతిరి రాజిరెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు కుక్కల కొంరయ్య, టిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మరిగిద్ద రాజు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళపల్లి వెంకటస్వామి, వార్డు మెంబర్ రూపిరెడ్డి నిరంజన్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు బండి మహేష్, ఓంకార్, తాళ్ళపల్లి భరత్, దాసరి అక్షయ్, తాళ్ళపల్లి కుమార్, బొనగిరి అనిల్, ఎండి షారుక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అమృతాలయంలో సాముహిక పూజలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ సమీ పంలోని అమృతాలయంలో వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవ రణలో ఉత్స వ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం సాముహిక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో గండి హనుమాన్ ఆలయ ప్రధాన అర్చకులు మాధవచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు యజ్ఞము, సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. వ్రత కార్యక్రమంలో సర్పంచ్ దంపతులతో పాటు బిజెపి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి డాజెఎన్.వెంకట్, ఉత్స వ కమిటి సభ్యులు దంపతులు పాల్గొన్నారు. అనంతరం కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గూడ రాంరెడ్డి, అర్చకులు రవీంధర్‌శర్మ, దివాకచార్యులు, సత్యనారాయణ, మురళి, ఉత్స వకమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో అబాకస్ తరగతులు ప్రారంభం

కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :



అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో మ్యాట్రిక్స్ అబాకస్, వేదిక్ మ్యాథ్స్ తరగతులను ఆదివారం ప్రారంభించినట్లు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు పలు పోటీ పరీక్షల గురించి అవగాహన కల్పించాలని, వాటికి సంబంధించిన అంశాల పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ తరగతులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అబాకస్ తరగతులు ద్వారా విద్యార్థుల మేథస్సు పెంపుదలకు చాలా ఉపయోగపడుతుందని, పోటీ తత్వాన్ని పెంచుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుండే అబాకస్ గురించి ప్రత్యేకంగా తెలుపాలని కోరారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని ఉత్తమ ప్రదర్శన కనబర్చి అగ్రగామిగా నిలువాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు గణితశాస్త్ర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో చైల్డ్ లైన్ దోస్తీ వారోత్సవాలు విజయవంతం చేయాలి

### -చైల్డ్ లైన్ 1098జిల్లా కో ఆర్డీనేటర్ ఆవుల సంపత్ యాదవ్

మానకొండూర్,ప్రభాతవార్త :

ఈ నెల 14నుండి 20వరకు జిల్లాలో చైల్డ్ లైన్ సే దోస్తీ వారోత్స వాలను విజయవంతం చేయాలని చైల్డ్ లైన్ 1098జిల్లా కో ఆర్డీనేటర్ ఆవుల సంపత్ యాదవ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంపత్ మాట్లాడుతూ నేడు అధికారులకు చైల్డ్ సే దోస్తీ బ్యాండ్ పిల్లల చేత కట్టించడం జరుగుతుందన్నారు. 15న సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ పైన డ్రాయింగ్ పోటీలు, 16న బాలల హక్కుల పై 5 స్కూల్స్ లో బహిరంగ సభ, చర్చలు నిర్వహించనున్నట్లు, 17న బాల్య వివాహాలు, వేధింపులపైన 5 గ్రామ పంచాయితీలలో అవగాహన సదస్సులు, తీర్మానం, 18న ప్రభుత్వ కార్యాలయాల్లో ఉచిత 1098నెంబర్ పై అవగాహన, 19న బాలల పై వేధింపులకు వ్యతిరేకంగా సోషల్ వర్క్ స్టూడెంట్స్‌తో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20న పిల్లలకు బహుమతుల ప్రధానోత్స వం చైల్డ్ లైన్ సే దోస్తీ వారోత్స వాలు ముగింపు ఉందన్నారు. వారోత్స వాలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 1098 నెంబర్ పిల్లల కు, పెద్దలకు, అధికారులకు చేరవేసి పిల్లల సమస్యలు తీర్చడానికి జిల్లా పాత్రికేయులు పాత్ర అమోఘం అని, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేటివరకు 2904 మంది పిల్లల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారంతో పరిష్కరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ 1098టీం భూమేష్, పుష్పలత, కుమార స్వామి, మమత, సాయికిరణ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఒపెన్ డిగ్రీ ప్రవేశాలకు ఈ నెల 15 వరకు గడువు పొడగింపు

హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :

ఈ నెల 15లోగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ కోర్సులకు ప్రవేశం పొందడానికి నవంబర్ 15 వరకు గడువు పొడగించినట్లు హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అధ్యాయన కేంద్ర సమన్వయ అధికారి సమ్మయ్య, ప్రిన్సిపాల్ పరమేశ్వర్‌లు తెలిపారు. డిగ్రీలో ప్రవేశం పొందడానికి ఇండర్మీడియేట్, పాలిటెక్నిక్, ఐటిఐ, ఓపెన్ ఇంటర్ పూర్తి అయిన వారు అర్హులని వారు తెలిపారు. అలాగే గతంలో ప్రవేశం పొందిన ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులకు ప్రతి ఆదివారం కౌన్సిలింగ్ తరగతులు జరుగుతున్నట్లు తెలిపారు. కౌన్సిలింగ్ తరగతులకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరైతే ఉత్తీర్ణత పొందడానికి సులభంగా ఉంటుందని సూచించారు.

# ఏ హోదాల్లో ఉన్న సామాజిక సేవను అలవరుచుకోవాలి

**వీణవంక, ప్రభాత వార్త:**



పూర్వ విద్యార్థులు ఏ హోదాల్లో ఉన్న సామాజిక సేవను అలవర్చుకోవాలని అగ్రహారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలో 1995 - 1996 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యా భోధనతో పాటు విద్యార్థులు భావితరాలకు ఉపయోగపడే తీర్చిదిద్దితేనే వివిధ హోదాల్లో స్థిరపడ్డందుకు గర్వపడుతున్నానని అన్నారు. మిగతా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... డబ్బు, ధనంతో వెలకట్టలేని పవిత్రమైన వృత్తిని, గురు శిష్యుల మధ్యఉండే అనుబంధం మహోన్నతమైనదని కొనియాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆత్మీయతను పంచుకొన్నారు. దీనికి ముందు ఉపాధ్యా యులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మా నించారు. రాజీ రెడ్డి, నాగ భూషణం, శ్రీనివాస్, ముల్కల కుమార్‌లతో పాటు తదితరుల ఉపాధ్యాయ బృందం, డిప్యూటి కమర్షియల్ టాక్స్ ఆఫీసర్, పూర్వ విద్యార్థులు వీణవంక ఉప సర్పంచ్ వోరెం భాను చందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## ప్రసన్నంజనేయ స్వామి దేవాలయం పూష్కరోత్సవ మహా కుంభాభిషేకం

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :**



పట్టణంలోని సుంరయ్యనగర్‌లోని ప్రసన్నంజనేయస్వామి దేవలయం పుష్కరోత్స మహాకుంభిషేకం అదివారం అలయ కమిటి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పాల్గొన్ని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వంలో సంప్రదాయలకు పండుగులను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దూస వినయ్ నాయకులు కార్మికనాయకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ బాలుర కబడ్డి చాంపియన్ పోటీల అసిస్టెంట్ కోచ్ గా మదన్ ఎంపిక

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :**



48వ జాతీయ బాలుర కబడ్డి చాంపియన్ పోటిలకు అసిస్టెంట్ కోచ్‌గా రాజన్న సిరిసిల్ల వాసి బాదావత్ మదన్ ఎంప కయ్యరు. సిరిసిల్ల చెందిన వ్యాయావ ఉపా ధ్యాయిడు బాదవత్ మదనన ఎంపిక చేస్తూ తెలంగాణ కబడ్డీ అసోసియెషన్ సెక్రటరి జగదీశ్వర్ యాదవ్ ఉత్వర్తులు జారి చేశారని మదన్ తెలిపారు. పలువురిని నాయకులు సంపత్, చక్రపాణి, రామ్‌కుమార్, తిరుపతి పలువరు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కట్టమైసమ్మ ఆలయ వార్షికోత్సవం

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :**



పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలోని కట్టమైసమ్మ ఆలయం 21వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ కమిటి అధ్వర్యలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు బొల్లి రాంమ్మోన్, అర్బన్ వార్డు కౌన్సిలర్ జాగిరి శైలు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీకాంత్, సంజీవ్ గౌడ్, శేఖర్, పోకల వేణు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :**



సిరిసిల్ల పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు జిందం చక్రపాణి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదివారం చక్రపాణి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, చిక్కల రామరావు, బొల్లి రాంమ్మోన్, సంజీవ్ గౌడ్, సబ్బని హరిష్, సాత్తర్, సికిందేర్ పలువురి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు శుభాకంక్షాలు వెల్లువెత్తింది.

## బాధిత కుటుంభానికి పరామర్శ

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



మండలంలోని ఆరవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ అన్నెమల్ల కాంతయ్య తల్లి హన్మవ్వ గత నాలుగు రోజుల క్రితం మరణించగా ఆదివారం మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య వారి కుటుంభాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. పరామర్శలో మాల మహానాడు జగిత్యాల జిల్లా అధ్యక్షులు పోనగంటి రాజయ్య, రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, చేనాళ్ల సుమన్ ఉన్నారు

## ఆ "పూర్వ" సమ్మేళనం

**కొడిమ్యాల ప్రభాత వార్త:**



కొడిమ్యాల మండలంలోని 1986-1987 పదవ తరగతి బ్యాచ్ స్థానిక అక్షయ గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయతతో పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. తమ కుటుంబ పరిచయం చేసుకున్నారు. అందరు కలసి మెలసి ఉత్సాహంగా గడిపారు.

## సిఐ ని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**మానకొండూర్,ప్రభాతవార్త :**

మానకొండూరు సీఐ మాదాసు రాజకుమార్ ను ఆదివారం మానకొండూరు నియోజకర్గం ఎమ్మెర్పీఎస్ ఇంచార్జ్ తుంగ అంజయ్య మాదిగ, జిల్లా నాయకులు కొంద్ర శంకర్ మాదిగ, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటి సామాగ్రి ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన కర్నె రాజీరు తన కూతురు అదే గ్రామానికి చెందిన పర్లపల్లి మొగిళి ఇంటి సామాగ్రి ధ్వంసం చేసినందున బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు.

## యువత సన్మార్గంలో పయనించాలి

### -ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

### -అన్నారంలో పర్యటించిన ఎమ్మెల్యే, జీవిఆర్

**మానకొండూర్,ప్రభాతవార్త :**

యువత సన్మార్గంలో ప్రయాణించి, ఉన్న ఊరు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపు నిచ్చారు. ఆదివారం మానకొండూర్, అన్నారం గ్రామాలలో తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు పల్లెల్లో విస్తృతంగా పృటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించిన రాత పరీక్షల్లో అన్నారం గ్రామానికి చెందిన 40 మంది యువకులు ఉత్తీర్ణులయ్యారు. తేహ దారుడ్య పరీక్షల కోసం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో శిక్షణ నిమిత్తం వ్యాయామ వసతుల ఏర్పాట్ల కోసం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ అన్నారం గ్రామ పోలీస్ ఉద్యోగులకు నిలయంగా మారిందని, ఇదే గ్రామానికి చెందిన 60 మంది యువకులు ప్రస్తుతం కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్నారని, మళ్ళీ మరో 40 మంది రాత పరీక్షల్లో ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. గ్రౌండ్లో రన్నింగ్ ట్రాక్, షాట్ పుట్, లాంగ్ జంప్ వసతులతో పాటు విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే యువతకు క్రీడా సామాగ్రిని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అన్నారం, రాఘవాపూర్ గ్రామాలలోని అబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కళ్యాణలక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం మానకొండూర్ గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి, తమ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యుడు తాళ్ళపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీపీ సులోచన శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు రొడ్డ పృధ్వీరాజ్, బొట్ల కిషన్, వీరేశం, పురం అనిల్, రాయికంటి కిరణ్, పప్పు సమ్మయ్య, రామస్వామి, పప్పు మల్లేశం, గోపాల్, టీఆర్‌ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సిఎం కేసీఆర్ లక్ష్యం

**- రాష్ట్రంలో కుల సంఘాల అభివృద్ధికి కృషి**
**- ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు వినియోగించుకోవాలి**
**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ రమణ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,అన్నివర్గాల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.ఆదివారం జగిత్యాల పట్టణ మేరు సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ,మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నికులాల వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా కులసంఘాలకు సొంత భవనాలను నిర్మించుకునేందుకు ప్రభుత్వం స్థలాలను కేటాయిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. అన్నివర్గాల అభ్యున్నతి కోసం దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు.రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఉద్యమ నాయకులు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో



అన్ని కుల సంఘాల అభివృద్ధికి మేరు సంఘానికి రూ.12 లక్షల నిధులు మంజూరు చేశామని అన్నారు.ప్రపంచీకరణ అయిన తర్వాత చేతి వృత్తుల వారికి,మేరు సంఘానికి సైతం కొంత ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడ్డదని అన్నారు.ప్రపంచ స్థాయిలో దుస్తులు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగే విధంగా కృషి చేయాలని కోరారు.మేరు సంఘానికి అండగా ఉంటామని, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. జగిత్యాల పట్టణాన్ని 6 సంవత్సరాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ పద్మశాలి,మేరు రెండు సంఘాలు విడదీయలేనివి అని అన్నారు.ఎమ్మెల్సీ ఎల్ రమణ నేటి ఆధునిక ప్రపంచంలో మేరు వృత్తి దారులు ఉపాధి కోల్పోయే అవకాశం ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు అండగా ఉందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికై పాటుపడుతూ సంక్షేమ సహకారాలను ఎల్లవేళలా అందిస్తుందని తెలియజేశారు. అనంతరం ఆన్‌లైన్‌లో మేరు సంఘం పాటలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జి రవీంధర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు దాసరి లావణ్యప్రవీణ్,పంబాల రామ్‌కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,మేరు సంఘ కార్యవర్గ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హరితహరంపై గొడ్డలి వేటు

**- ప్రజాధనం దుర్వినియోగం - నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం**

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ఆకుపచ్చ తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహరం అధికారుల నిర్లక్ష్యంతో అబాసుపాలు అవుతోంది. రెండు శాఖల అధికారుల సమన్వయ లోపం కారణంగా ఎటువంటి ముందస్తు ప్రణాళికలు లేకుండా అఘమేఘాల మీద అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటడంతో అవి పెరిగాక ఇష్టారాజ్యంగా చెట్లను నరుకుతున్నారు. దీంతో హరితహరం కార్యక్రమం నాటుడు, నరుకుడు అన్నట్లుగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఏటా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ మొక్కలు నాటుతున్న సరైన ప్రణాళిక లేక లక్ష్యం చేరాలనే తాపత్రయంతో ఖాళీ జాగా కనబడితే చాలు గుంటలు తీసి మొక్కలు నాటడం అన్నట్టుగా వ్యవహరించారు. ప్రధాన రహదారులు, గ్రామాల అంతర్గ రహదారులకు ఇరువైపుల మొక్కల పెంపకం మూడునాళ్ళ ముచ్చటగా మారింది. వివరాళ్ళోకి వెళితే...గోధూర్ గ్రామం నుంచి మెట్‌పల్లి వెళ్ళే ప్రధాన రహదారిలో గత మూడు సం.ల క్రితం మొక్కలు నాటారు. అవి పెరిగి పెద్ద అవడంతో సోలార్ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ అధికారులు నరికి వేశారు. విద్యుత్ శాఖ అధికారులు చెట్ల కొమ్మలు నరికివేసి విద్యుత్‌కు అంతరాయం కలగకుండా చూస్తుంటారు. కానీ సోలార్ విద్యుత్ తీగల క్రింత ఉన్న పదుల సంఖ్యలో చెట్ల కొమ్మలు, పదుల సంఖ్యలో మొత్తం చెట్లను రాత్రి వేళల్లో రంపపు మిషన్‌తో కోయడం





గమనార్హం. హరితహరాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడం వెనుక అంతర్యం ఏమిటి? రైతులు తమ పంట పొలాల్లో ఉన్న చెట్ల వల్ల పంటకు నీడనిస్తుందని కొమ్మలు తొలగిస్తే అట్టి రైతులకు జరిమానాలు విధించే అధికారులు సోలార్ వైర్లకింద ఉన్న మొక్కలను మొదటికే నరికి వేస్తే కనిపించక పోవడం వారికి ఎలాంటి జరిమానా విధించకపోవడం విడ్డూరంగా ఉంది. హరితహరం నిబంధనల మేరకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములతో పాటు కార్యాలయాలు, ఎలాంటి అడ్డంకులు లేని చోట మాత్రమే మొక్కలు నాటాల్సి ఉంటుంది. అయితే యంత్రాంగం మాత్రం అందుకు విరుద్ధంగా కార్యక్రమం చేపడుతుంది. దీంతో నాటిన మొక్కలు 1,2 సంవత్సరాలకే గొడ్డలి వేటుకు గురవుతున్నాయి. ఫలితంగా ప్రతి సంవత్సరం ఎంతో అట్టహాసంగా చేపడుతున్న హరితహరం పర్యవేక్షణ లోపంతో మధ్యలోనే నీరుగారు పోతుందని విమర్శలు వినబడుతున్నాయి. రైతులకు తమ పంట పొలాలకు కోతుల బెడద నుంచి, చెట్ల నీడ వల్ల పంట దిగుబడి తగ్గుతుందని చెట్లను నరికితే జరిమానాలు విధించే అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు చెట్లను నరికి వేసి ప్రభుత్వ ధనం, పర్యావరణానికి నష్టం కల్గిస్తున్న అధికారులు స్పందించకపోవడం వెనుక అంతర్యం ఏమిటి అనే వాదనలు వినిపిస్తున్నాయి.

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం : ఎంపిడిఒ ప్రభు**

మా దృష్టికి రాలేదని విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుని తగిన జరిమానా విధిస్తామని అన్నారు. తక్షణమే పంచాయితీ కార్యదర్శి ద్వారా పూర్తి వివరాలు సేకరించి అనుమతి లేకుండా చెట్లను కొట్టివేసిన బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# తెలంగాణ లేబర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ లేబర్ పార్టీ రామగుండం నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని స్ఫూర్తి భవన్‌లో జరిగింది. రామగుండం నియోజక వర్గంలోని, రామగుండం కార్పొరేషన్‌కు సంబంధించిన 50 డివిజన్ల నుంచి, రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాలకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశానికి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి జిఎన్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ హాజరై మాట్లాడారు. సమావేశంలో పలు సమస్యలపై ఉద్యమించాలని తీర్మాణం చేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లప్ప తిరుపతి, కన్నం భాను చందర్, జక్కం కవిత సుగుణ, మంద రాజయ్య, జి.అఖిల్ వర్మ, మేకల జాషువా స్వామి, ఎస్.ప్రసాద్, ఠాకూర్ ధనసింగ్, నాయకులున్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానంను దర్శించుకున్న ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** 7 శనివారాలు దర్శనంతోపాటు తలనీలాలు సమర్పణ మొక్కులో భాగంగా తిరుమల తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో రాణించాలని, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్, రామగుండం ప్రజలందరూ చల్లంగా ఉండేలా దీవించాలని వేడుకున్నారు. అదేవిధంగా రామగుండం నియోజక వర్గ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని మొక్కుకున్నారు.

# రాష్ట్రంలో ప్రకంపనలు లేపుతున్న మోడీ రామగుండం ప్రసంగం

**- హైదరాబాదీయులనడమే ప్రధాన చర్చ - పరోక్షంగానే పీఠాలను కదిలించింది**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం రామగుండంలో చేసిన ప్రసంగం రాష్ట్ర రాజకీయాలలో వేడి వేడి ప్రకంపనలు లేపుతున్నాయి. రాష్ట్రంలో తాజాగా నెలకొన్న రాజకీయ పరిస్థితులపై నరేంద్ర మోడీ ప్రసంగం కొనసాగింది. అదొక అధికారిక కార్యక్రమం అయినప్పటికీ ఆ వేదికపై రాజకీయాలు ప్రస్తావించకుండానే పరోక్షంగా రాజకీయంగా ఉపన్యాసం కొనసాగిందని పలువురు రాజకీయ విజ్ఞులు, పరిశీలకులు భావిస్తున్నారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారంను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రధాన మంత్రి కార్యక్రమానికి కూడా హాజరు కాకపోవడం గమనార్హం. ప్రధాన మంత్రి రామగుండం వస్తున్న సందర్భంగా ఈ ప్రాంతంలోని నాలుగు జాతీయ కార్మిక సంఘాలు, సింగరేణి గుర్తింపు యూనియన్ అయిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్)తోపాటు విప్లవ కార్మిక సంఘాలైన గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం, ఐఎఫ్‌టియు, ఏఐఎఫ్‌టియు, పౌర హక్కుల సంఘం ఇలా అన్ని ప్రజా సంఘాలు సైతం ఐక్యం కావడం విశేషం. అసలు ఒక మాటలో చెప్పాలంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారంను జాతికి అంకితం చేయడానికి వస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని అడ్డుకోఆవలని ఆయన కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేయాలని ముఖ్యంగా వామపక్ష పార్టీలు చేసి ప్రచారం పెద్ద ఎత్తున జరిగింది. ఇందులో ప్రధానంగా సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేట్ పరం చేస్తున్నారన్న వార్త కూడా విపరీతంగా ప్రచారం చేశారు. అందులో టిఆర్ఎస్ పార్టీ అనుబంధ టిబిజికెఎస్ పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సింగరేణిలో ఒక్క భాజాపా అనుబంధ బిఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు నిరసన ఉద్యమాలు చేశారు. ఈ పరిణామాల అన్నింటిని దృష్టిలో ఉంచుకొని నరేంద్ర మోడీ ప్రసంగం మొదలైందని చెప్పవచ్చు. తన ప్రసంగంలో ఎక్కడ ఒక రాజకీయ నాయకుని పేరు కానీ, ఇతర అంశాలు కూడా చేయకుండా పరోక్షంగా ఏ రాజకీయ పార్టీకి ఏ విధమైన గాయం తగలాలో అలాంటి డైలాగులతో మోడీ చాలా చాకచక్యంగా తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఏ రాజకీయ పార్టీని టార్గెట్ చేశారో ఆ రాజకీయ పార్టీ గుండెల్లో మంటలు లేపారు. ఒక నిజమైన రాజకీయ వాది ఎలా వ్యవహరించాలో ఇలా ఉంటుందని చూపించారు. నరేంద్ర మోడీ ఒక్క హైదరాబాదీ అన్న తన ప్రసంగంలో చేర్చడమే రాష్ట్ర వ్యాప్తంగా ఒక సంచలన ప్రకంపనలు సృష్టించింది. నన్ను ఎన్ని తిట్టిన వారి తిట్ల నుంచి నేను నాశక్తిని, నా ఓపికను మరింత అభివృద్ధి చేసుకునే ఓపిక నాకు ఉందని, నేను నిరూపిస్తున్నాను, ఎవరూ ఎన్ని తిట్లు తిట్టిన ప్రభుత్వం సొమ్మును అప్పన్నంగా తిన్న వారిని మాత్రం వదిలేది లేదని, కాళేశ్వరం ప్రాజెక్ట్ స్కాంను చెప్పకనే అరటి పండువొలిచి పెట్టినట్లు స్పష్టం గా చెప్పి బల్ల గుద్ది మరి చెప్పిన ఘనత ఈ తరం రాజకీయాలలో నరేంద్ర మోడీకి చెల్లు బాటు అయ్యిందని ప్రముఖ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎన్నో ప్రతివ్యూహాలు చేసిన వారికి ఈ సభకు ఇంత పెద్ద మొత్తంలో విజయవంతంగా జరగడం అదొక చెంప పెట్టు అని, అనకనే అన్నారు. సింగరేణి సంస్థలో కేంద్ర ప్రభుత్వం వాటా 49శాతం అని, రాష్ట్ర ప్రభుత్వం వాటా 51శాతం ఉందని, కేంద్రం కన్న పెద్ద వాటాను కలిగిన రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తున్న సింగరేణి సంస్థను ప్రైవేట్ వారికి ఎలా అమ్మ కలుగుతామని నరేంద్ర మోడీ ఎదుటి వారికి ఎదురు ప్రశ్నలు వేశారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా రామగుండం ప్రసంగం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రానున్న కాలంలో రామగుండం రాజకీయాలలో అత్యంత కీలకమైన అంశంగా ఈ ప్రసంగం తయారు అవుతుందని చెప్పవచ్చు.

# కార్మిక రత్న నేషనల్ అవార్డును అందుకున్న జక్కుల దామోదర్ రావు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** 2022 సంవత్సరంకు గాను ఓసిపి 1 అక్టింగ్ ఫోర్‌మెన్ జక్కుల దామోదర్ కార్మిక రత్న నేషనల్ అవార్డు అందుకున్నారు. ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాక్రిష్ణ,జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రమనియన్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. అవార్డు అందజేసిన వారిలో ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మన్వీన్‌సింగ్ పర్చా, నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.విజయలలిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం.గౌతం పాల్గొన్నారు.

# బాల్యం దేవుడిచ్చిన వరం

మొదటి పేజీ తరువాయి...

చిన్నపిల్లల మనస్సు పువ్వులాంటిది. వారిని ప్రేమతో పెంచాలి. వారే రేపటి పౌరులు వారే రేపటి భారతదేశ భాగ్య విధాతలు. 1957భారత తొలి ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకొనే నేటి బాలల దినోత్సవ వేడుకలు. ఈ నేటి బాలల దినోత్సవంతోనే బాల్యానికి కొంత భరోసా అని మేధావులు అంటున్నారు.

**నేటి బాలల చేతుల్లోనే దేశ భవిత్యం:** నేటి బాలలే రేపటి దేశ భవిత్యం వారి చేతుల్లోనే ఆధారపడి ఉందని, వాళ్ళు సక్రమమైనా దారిలో నడిస్తేనే దేశానికి మంచి పేరు ప్రతిష్టలు, కీర్తి లభిస్తాయి. అలా కాకుండా వారు పెడదారి పడితే దేశ భవిత్యం నాశనమైతుంది. బాలలను సక్రమంగా తీర్చిదిద్దాల్సిన బాధత్య ఆవశ్యకత తల్లిదండ్రుల,ముఖ్యంగా గురువులపై ఉంది. పిల్లలను సన్మార్గంలో పయనింపజేస్తే దేశం అన్ని రంగాల్లో బలపడి ఇతర దేశాలకు ఆదర్శప్రాయమౌతుంది. ఈ విషయాన్ని చక్కగా గుర్తించారు. స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసిన జవహర్ లాల్ నెహ్రూ.

**చాచా నెహ్రూ సూర్తితో వేడుకలు:** చాచా నెహ్రూ నవంబర్ 14న ఆయన జన్మదినం అయితే నెహ్రూ తన కూతురు చిన్న తనంలో అమెతో కాలం గడపకపోవడంతో ప్రతి చిన్న పిల్లల్ని దగ్గరకు తీసుకొనేవారని, ఈ క్రమంలో ఆయనను చిన్న పిల్లలు ప్రేమతో చాచా నెహ్రూ అని పిలిచేవారని తెలుస్తోంది. అందుకే ఆయనకు పిల్లల మధ్య ఉన్న బంధానికి గుర్తుగా ఆయన జన్మదినంగా 14ను గుర్తించవద్దని, తనకు ఇష్టమైనా బాలల దినోత్సవంగా నవంబర్ 14ను గుర్తించాలని నాటి ఆయన సూచనలతో నాటి నుంచి నేటి వరకు జవహర్ లాల్ నెహ్రూ జన్మదినంను దేశమంతా ఉన్న పాఠశాల్లో పిల్లలతో నెహ్రూ వేశాల రూపంతో కార్యక్రమాలు, ఆటలు, పాటలు, వ్యాస రచన సాంస్కృతిక పోటిలతో ఘనంగా బాలల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

**1957నుంచి బాలల దినోత్సవం :** నెహ్రు పుట్టిన రోజు నవంబర్14 ఆయనకు చిన్నపిల్లలంటే ఎంతో ఇష్టమని, కానీ యన స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేయడం వల్ల ఎక్కువ కాలం జైళ్ళలోనే గడపాల్సి వంచ్చిదటా. దీంతో ఆయన కూతురుతో ఎక్కువ కాలం గడపలేకపోయారని దీంతో దేశంలోని చిన్న పిల్లలందరిని దగ్గరగా తీసుకుంటూ ప్రేమగా చూసేవారని, దీంతో పాటు సమయం దొరికినప్పుడల్లా ఎక్కువగా చిన్న పిల్లలతో గడిపారని చరిత్ర చెబుతోంది. దీంతో పాటు ఆయన తొలి ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలోని బాలల అభివృద్ధికి అనేక కృషి చేశారని, అలాగే తనకు పిల్లల మీద ఉన్న ప్రేమ 1954సంవత్సరంలో నెహ్రు పుట్టిన రోజును బాలల




దినోత్సవంగా జరుపుకోవడం మొదలు పెట్టారు అనధికారికంగా, అయితే మూడు సంవత్సరాల అనంతరం 1957సంవత్సరంలో నవంబర్ 14బాలల దినోత్సవంను అధికారికంగా జరుపుకునేలా ప్రకటించారని తెలుస్తోంది. అప్పట్టి నుంచి నెహ్రు పుట్టిన రోజునే ఈ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహింస్తూ పాఠశాల్లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింస్తూ పిల్లలకు వివిధ కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహింస్తూ బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.

## పూర్తి స్థాయిలో అమలు కానీ బాలకార్మికుల హక్కులు.?

బాల కార్మికుల హక్కులు ఇప్పట్టికీ పూర్తి స్థాయిలో అమలు కావడంలో లేదు. దీనికి నిదర్శనమే మండల వ్యాప్తంగా ఉన్న ఇటుక బట్టిల్లో అనేక మంది బాలల పని చేస్తున్నారు. ఈ ఇటుక బట్టిల్లో చాలీ చాలని వేతనాలతో అసంఘటిత రంగంలో నిత్యం పని చేస్తూనే ఉన్నారు. వారి కష్టానికి తగిన వేతనం లభించదు, శ్రమ దోపిడికి గురైతూనే ఉన్నారు. కొన్ని బట్టిల్లో కనీస వసతులతో పాటు పిల్లలకు కల్పించాల్సిన కనీస హక్కులు విద్యా, ఆరోగ్యం, తదితర వాటిని కొందరు వ్యాపారు అందింస్తున్నప్పట్టికీ మరి కొందరు ఇటుక బట్టిల వ్యాపారులు వారికి కల్పించాల్సిన విద్యా హక్కు చట్టం, తదితర హక్కులు కనీస వసతులు మృగ్యమైతున్నాయి. దీంతో పిల్లల్ని తేలిగ్గా మోసానికి గురి చేస్తూ బట్టి పనుల్లో చేర్చిచుకుంటూ పనులు చేయిస్తున్నారు. దీంతో పాటు వారికి నిర్ధిష్టమైన పని గంటలు లేవు, తదితర సామాజిక భద్రతా చర్యలు శూన్యం. ఆయా బట్టీలో వారి పరిస్థితులు చూస్తే భయంకరంగా ఉంటాయి మరీ.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పీఆర్టీయు ధ్యేయం

- ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పిఆర్టియు ధ్యేయమని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి పేర్కొన్నారు.పీర్టీయు జగిత్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్‌లో జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ 15 రోజుల్లో బదిలీలు,ప్రమోషన్ల షెడ్యూల్ విడుదలవుతుందని తద్వారా అర్హత ఉన్న అందరు ఉపాధ్యాయులకు ప్రమోషన్లు వస్తాయని తెలిపారు.అలాగే బదిలీల కంటే ముందుగానే బ్లాక్ చేసిన 13 జిల్లాల ఉపాధ్యాయుల స్పౌజ్ బదిలీలు జరిపిస్తామని తెలిపారు.పిర్టీయు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయిస్తామని,398 వేతనంతో జాయిన్ అయిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇప్పిస్తామని,పండింట్,పిఈటి అప్ గ్రేడెషన్ ప్రక్రియ పదోన్నతుల కంటే ముందుగానే జరిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర రావు మాట్లాడుతూ 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన వేరే జిల్లాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు వెళ్లేందుకు అవసరమైన ప్రక్రియ జరిగేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని అలాగే పెండింగ్ సమస్యలు అన్నీ సాధిస్తామని తెలిపారు.శాసనసభ్యులు పూల రవీంధర్ మాట్లాడుతూ సంఘ నిర్మాణానికి సంఘ సభ్యులే పునాదులు కాబట్టి సంఘ సభ్యత్వం పెరిగే లాగా జిల్లా శాఖ పనిచేయాలని కోరారు.ఈ సందర్భంగా పిఆర్టీయు జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాధ్ రెడ్డి,బోయినిపల్లి ఆనందరావులు జగిత్యాల జిల్లా పిఆర్టీయు సంఘ 2022 సభ్యత్వ నమోదును 2411 గా తెలుపుతూ,అట్టి సభ్యత్వం వాటా నగదును రాష్ట్ర శాఖకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 18 మండలాల అధ్యక్ష కార్యదర్శులు,జిల్లా బాధ్యులు,రాష్ట్ర బాధ్యులు,ప్రాథమిక కార్యకర్తలు,ఉపాధ్యాయులు దాదాపు 300 మంది హాజరైనారు.

# నేటి నుంచి 55వ గ్రంథాలయ వారోత్సవాలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్

**కరీంనగర్, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా గ్రంథాలయ 55వ వారోత్సవాలు సోమవారం (నేటి) నుంచి నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా గ్రంథాలయ ఆవరణలో ఉద్యోగులతో వారోత్సవాల నిర్వహణపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని అన్ని పాఠశాల, కళాశాలల విద్యార్థులు గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కోవిడ్ కారణంగా గత రెండు సంవత్సరాలు వారోత్సవాలు జరుపుకోలేక పోయామని తెలిపారు. మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ సూచనల మేరకు ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లైబ్రెరీలోకి పిల్లలందరూ వచ్చి వివిధ కార్యక్రమాలలో పాల్గొని వెళ్ళడం మాత్రమే కాకుండా జిల్లా గ్రంథాలయ విశిష్టతను తెలుసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు మల్లయ్య, రాజమల్లు, మహేష్, కనకలక్ష్మి, నాగభూషణం, సరిత, గౌతమి, కిషన్, సుధీర్ కుమార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# దామోదర్‌కు కార్మికరత్న అవార్డు అభినందనీయం : గౌతం





**రామగిరి, నవంబర్13, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని విధులు నిర్వహిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు జక్కుల దామోదర్‌కు (ఫోర్‌మేన్) కార్మికరత్న అవార్డు అందుకోవడం అభినందనీయమని ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య ఆదివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో (ఫోర్‌మేన్) విధులు నిర్వహిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు జక్కుల దామోదర్‌కు కార్మికరత్న అవార్డు, (నేషనల్ అవార్డు) న్యూఢిల్లీలో నిర్వహించిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్, బహుజన సాహిత్య అకాడమి(బిఎస్ఏ అధ్యక్షులు) కార్యక్రమంలో నేషనల్ కమీటి చైర్మెన్ నల్లా రాధకృష్ణ చేతుల మీదుగా అందుకోవడం ఆనందనీయమని పేర్కొన్నారు. గతంలో అనేక అవార్డులను అందుకన్న దామోదర్ మరిన్ని అవార్డులను సొంతం చేసుకోవాలని అంకాక్షించారు. ప్రతి సంవత్సరం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యన్నతికి నిరంతరంగా పని చేస్తూ వారి సాహిత్యాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఏటా ప్రజా ఉద్యమాకారులకు సాహిత వేత్తలకు, కవులకు, కళాకారులకు, పలు రంగాల్లో పని చేసే కార్మికులకు ఈ అవార్డులు బహుజన సాహిత్య అకాడమి(బిఎస్ఏ అధ్యక్షులు) ఆధ్వర్యంలో ఇవ్వడం చాలా ఆనందనీయమని ఆర్జీ3 ఏరియా టీబీజీకేఎస్ గౌతం శంకరయ్య అన్నారు.

# జాతీయ అవార్డుకు ఎంపికైన తుర్కపల్లి గ్రామ సర్పంచ్ పద్మ



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని తుర్కపల్లి గ్రామ సర్పంచ్ కాశోల్ల పద్మ, దుర్గా ప్రసాద్ సావిత్రిభాయి పూలే జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. మహిళా సాధికారతలో భాగంగా ప్రజాసేవకు అంకితమైన మహిళా ప్రజాప్రతినిధులకు బహుజన అకాడమీ వారు అందించే సావిత్రిభాయి పూలే జాతీయ అవార్డులను బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ చైర్మన్ నల్ల రాధాకృష్ణ ఢిల్లీలో ప్రకటించారు. ఈ అవార్డును సర్పంచ్ పద్మ డిసెంబర్ 18న హైదరాబాదులో అందుకోనున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడుతూ గ్రామంలో మంత్రి కేటిఆర్, ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, రైతుబంధు మండల అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావుల సహకారంతో గ్రామ అభివృద్దితో పాటు ప్రజలకు సేవ చేశామని, మాపై నమ్మకంతో ఆశీర్వదించి గెలిపించి వారికి సేవచేసే అవకాశం కల్పించి ఈరోజు అవార్డు రావడానికి కారణమైన గ్రామ ప్రజలకు, సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులకు అవార్డుకు ఎంపిక చేసిన నేషనల్ అకాడమీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మకు గ్రామ ఉపసర్పంచ్ కృష్ణవేణి, టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జవ్వాజి బాలకృష్ణ, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పలువురు అభినందనలు తెలిపారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 175 మంది లబ్ధిదారులకు 57.83లక్షల రూపాయల విలువజేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలైన నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ ఓ వరంలా పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్, ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణాధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్‌లు, ఎఎంసి చైర్మన్‌లు, కౌన్సెలర్స్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఎగ్జిట్ పాలసీ లేదనటం సరికాదు

**- నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలను ఖండించిన టిఎస్‌యుటిఎఫ్**

**- పిఎఫ్ఆర్డీఏ రద్దు చేయాలి**

**- దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి**

**- టిఎస్‌యుటిఎఫ్**

సిరిసిల్ల, ప్రభాతవార్త :

జాతీయ పెన్షన్ పథకాన్ని అంగీకరించి అమలు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు బయటకు వచ్చే స్వేచ్ఛ లేదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్‌యుటిఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లాశాఖ తీవ్రంగా ఖండించింది. ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి కార్పోరేట్ వ్యాపారుల షేర్ మార్కెట్ వ్యాపారంలో ఫైనాన్స్ క్యాపిటల్‌గా పబ్లిక్ మనీని వినియోగించుకోవటానికే చందాతో కూడిన ఫించన్ పథకాన్ని అమలు చేస్తున్నారని, వారి ప్రయోజనాలు కాపాడటానికే నిర్మలా సీతారామన్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2004లో బిజెపి ప్రభుత్వం జాతీయ పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టగా తదనంతరం అధికారంలోకి వచ్చిన యుపీఎ ప్రభుత్వం దొడ్డిదారిన రాష్ట్రాల్లో అమలు జరిపించిందని గుర్తు చేశారు. కుటుంబాల సామాజిక భద్రత పట్ల ఆందోళన చెందుతున్న సిపిఎస్ ఉద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు దేశవ్యాప్తంగా సిపిఎస్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న క్రమంలో పాలక పక్షాలు రాజకీయ అస్థిత్వం కోసం ఉదో ్యగుల డిమాండ్‌కు తలొంచక తప్పడం లేదన్నారు. ప్రజలకు చెందాల్సిన పెన్షన్ సొమ్ము ప్రభుత్వాలకు కాదని వ్యాఖ్యానించిన కేంద్ర ఆర్థికమంత్రి నిజంగా ప్రజలపై ప్రేమే ఉంటే పిఎఫ్ఆర్డీఎ చట్టాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని, జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌ను పునరుద్ధరించాలని శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. కనీసం పాత పెన్షన్ విధానంలోకి మారడానికి రాష్ట్రాలకు స్వేచ్ఛనిచ్చే విధంగా పిఎఫ్ఆర్డీఏ చట్టాన్ని సవరించాలని కోరారు. జాతీయ విద్యావిధానం, జాతీయ ఫించన్ పథకం రద్దు కోరుతూ ఎస్టీఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణలో రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కొండికొప్పుల రవి, జిల్లా కార్యదర్శులు ఆడెపు శివకుమార్, అంబటి రమేష్, పొలాస మల్లేశంలు పాల్గొన్నారు.




## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో నలుగురు లబ్ధిదారులకు



మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సర్పంచ్ తాడెపు జ్యోతి, ఎల్లం గ్రామంలోని ఆకారపు దేవవ్వకు అరవై వేల రూపాయల చెక్కును, కొమ్మట అంజయ్యకు అరవై వేల రూపాయల చెక్కును అల్లెపు రేణుక నలభైవేల రూపాయల చెక్కును, జెల్ల మహేష్‌కు ఇరవై వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం కేసీఆర్ మంత్రి కేటిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కంచర్ల రాజలింగంగౌడ్, ఏయంసి వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు, భరత్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆలయ ఈవో కృష్ణప్రసాద్

వేములవాడ, ప్రభాతవార్త :

2023 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఆదివారం ఆలయ ఈవో కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేసి స్వామివారి కళ్యాణ మండపంలో ఈవో డి.కృష్ణప్రసాద్ ఆలయ అర్చకులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. 2023 సంబంధించి క్యాలెండర్ భక్తులకు విక్రయం చేయుటకు గాను ప్రచారశాఖలో ఒక క్యాలెండర్‌కు 90 రుసుము చెల్లించి పొందుటకు గాను ఈరోజు నుండి అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రతాప నవీన్, పర్యవేక్షకులు తిరుపతిరావు, స్థానాచారి అప్పాల భీమాశంకర్ ఉన్నారు.



## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌పై ఐక్యంగా పోరాడాలి...

వేములవాడ, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం తీసుకువచి ్చన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌పై కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు



రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం వేములవాడలో సిఐటియు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గుర్రం అశోక్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అనేక రంగాలలో ఉన్నటువంటి కార్మికుల కోసం సిఐటియు ప్రాతినిధ్యం వహిస్తూ వారి సమస్యల కోసం కృషి చేస్తుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాట ఉద్యమ కేంద్రంగా సిఐటియు కార్యాలయం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, కార్యదర్శి రమణ, ఉపాధ్యక్షులు రమేష్, గణేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అశోక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఎల్లాపు కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా తూమ్ లక్ష్మీకాంతరావు

వేములవాడ, ప్రభాతవార్త :

ఎల్లాపు కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా తూమ్ లక్ష్మీకాంతరావును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వేములవాడ పట్టణంలోని హరిమల గార్డెన్స్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లాపు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా గడప రఘుపతిరావు, కోశాధికారిగా రవీందర్‌రావు, దేవేందర్‌రావు, ఉమాపతిరావు, భగవంతరావు, తూమ్ మధు, శ్రీదేవి, సహాయ కార్యదర్శిగా మధుకర్‌రావు, దివ్యశ్రీ, ప్రచార కార్యదర్శులుగా గడప కిషోర్‌రావు, లక్ష్మణరావు, సాంస్కృతిక కార్యదర్శిగా రాఘవరావు, ప్రేమ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరైన జిల్లా కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు.



## కళాకారులకు గుర్తింపు కార్డులను అందజేయాలి

వేములవాడ, ప్రభాతవార్త :

కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులను అందజేయాలని నృత్య కళానికేతన్ సేవా సంస్థ వ్యవస్థాపకులు యెల్లా పోశెట్టి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా నూతన కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కళాకారులు పాటలను ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన కళాకారులు అందరికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్నారు. జనవరిలో జిల్లా కేంద్రం సిరిసిల్ల 3 వేల మందితో జిల్లా స్థాయి కళాకారుల సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కళాకారుల సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ వారి వినూత్న ప్రచారం

వేములవాడరూరల్, ప్రభాతవార్త :

ప్రజా రవాణా చైతన్య రథం ద్వారా వేములవాడ డిపో మేనేజర్ భీమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసీ అనే వినూత్న కార్యక్రమాన్ని వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో ఆదివారం ప్రారంభించి,



ఆర్టీసీ కళాబృందం ఆధ్వర్యంలో పాటలు పాడి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ భీంరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ఆర్టీసీ ప్రయాణం క్షేమదాయకంగా ఉంటుందని సంస్థను కాపాడుకునే బాధ్యత మన అందరిపైన ఉందని అలాగే ఆర్టీసీ ప్రయాణీకుల కోసం రకరకాల రాయితీ పాసులు అందజేస్తున్నామన్నారు. పెళ్ళిళ్లు, శుభాకార్యాలకు ఆర్టీసీ అతి తక్కువ ధరలతో బస్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. గ్రామంలోని దివ్యాంగులు, డయాలసిస్ పేషెంట్లు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు రాయితీ పాసులు ఇస్తామని చెప్పారు. సంస్థలో ప్రవేశపెట్టిన కార్గో పార్సెల్ ద్వారా అతి తకు ్కవ ధరలకే మీరు కోరిన చోటుకు పంపిస్తున్నామని అన్నారు. ఆర్టీసీలో ప్రయాణిస్తే కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వర్జిలాల్, శ్రీనివాస్ యాదవ్, ఆర్టీసీ కళాబృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీటీసీపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం బండపల్లి ఎంపీటీసీ గడ్డం రణధీర్‌రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన లింగంపల్లి బాబును కులం పేరుతో దూషించగా బాధితుడు ఫిర్యాదు మేరకు ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు అయినట్లు చందుర్తి ఎస్ఐ తెలిపారు. రణధీర్‌రెడ్డి బాబు వద్ద లక్ష రూపాయలు అప్పుగా తీసుకొనగా అట్టి డబ్బులు అడుగగా కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బుల విషయం గడ్డం రణధీర్‌రెడ్డిని ఆదివారం గ్రామపంచాయతీకి పిలిపించి అడగగా నన్నే పెద్ద మనుషుల సమక్షంలో పిలిపించి అడుగుతావా అంటూ కులం పేరుతో దూషించి పంచాయతీ కార్యాలయం ఆవరణలో చెంప మీద కొట్టినట్లు బాబు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై గడ్డం రణధీర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండలం రామయ్యపల్లె గ్రామ శివారున జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామయ్యపల్లె గ్రామానికి చెందిన సిరిసిల్ల వినోద్(22) అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. వినోద్ ద్విచక్ర వాహనంపై రాయపట్నం వెళ్లి తిరిగి వస్తుండగా ధర్మపురివైపు నుండి రాయపట్నం వైపు వెళ్లే టవేరా ఎదురెదురుగా ఢీకొనడంతో వినోద్ ద్విచక్రవాహనం నుండి రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# తెలంగాణ ముదిరాజ్ మహాసభ దినోత్సవం విజయవంతం చేయాలి

## మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కీసర సంపత్

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

తెలంగాణ ముదిరాజ్ మహాసభను జయప్రదం చేయాలని ఆదివారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కీసర సంపత్ పిలుపునిచ్చారు. కూరగాయల మార్కెట్ ఆవరణలో సంఘం నాయకులతో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు డా. బండా ప్రకాశం ముదిరాజ్ ఆదేశాల మేరకు నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం ఒకే రోజు రావడం, ఆరోజును ముదిరాజ్ ముద్దుబిడ్డలు అందరూ కూడా ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించాలని, నిరుపేదలైన మత్స్యకారులకు ప్రభుత్వం వివిధ పథకాల రూపంలో మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించే జెండా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కీసర సంపత్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమా సంపత్ ముదిరాజ్, మండల గౌరవ అధ్యక్షులు పోలవేన బిక్షపతి ముదిరాజ్, మండల యువత అధ్యక్షులు గుళ్ళ రాజు ముదిరాజ్, జిల్లా ముదిరాజ్ జిల్లా యువత విభాగం సెక్రటరీ నూనె సతీష్, యువత పీఆర్ఓ రెడ్డి, సురేష్ ముదిరాజ్, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రవి ముదిరాజ్, మెరిగా ప్రభాకర్ ముదిరాజ్, గుళ్ళ పాపన్న ముదిరాజ్, నేదురు సదయ్య ముదిరాజ్, భూమా రవీందర్ ముదిరాజ్, పోలు రమేష్, రణవేణి ఓదేలు, పిట్టల కొమురయ్య, పూదరి రవి, పూదరి సదయ్య, రాణవేణి రమేష్, పాలెపు తిరుపతి, బండారి కుమార్, బొజ్జ రాజయ్య, భూమా తిరుపతి, కొలిపాక మొగిళి, చుంచు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు నష్టం

## -- సర్వాయి పాపన్న మోకుదెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కయ్య వీరస్వామి గౌడ్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

సుప్రీం కోర్టు అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్పు ఇవ్వటం ఖండిస్తున్నామని దీనివల్ల విద్య, ఉద్యోగ రంగాల్లో బీసిలకే ఎక్కువ నష్టం జరుగుతుందని సర్వాయి పాపన్న మోకుదెబ్బ ( గౌడ సంఘం) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కయ్య వీరస్వామి గౌడ్ సుప్రీం కోర్టు తీర్పు పై మండిపడ్డారు. 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదని గతంలో చెప్పిన సుప్రీం కోర్టు ఎలా తీర్పు ఇచ్చిందని ప్రశ్నించారు. దేశం మొత్తం కలిపితే అగ్రవర్ణాలు 10 శాతం కూడా లేరని అందులో పేదవాళ్ళు 2 శాతం కూడా దాటరని అలాంటి వాళ్ళకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వటం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో మొత్తంలో బిసిలు 60 శాతం ఉంటే 27 శాతం రిజర్వేషన్ ఉందని దీన్ని బట్టి చట్టాలు శాసనాలు అధికారంలో ఉన్నవాళ్లకు చుట్టాలు అయ్యాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రయోజనాలను కాపాడల్సింది పోయి కొన్ని వర్గాల చేతుల్లో కీలు బొమ్మగా మారి పరిపాలన కొనసాగిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా బిసిలు మేల్కొనకపోతే భావితరాల భవిష్యత్ అంధకారంలోకి నెట్టబడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిసి కుల సంఘాలు ఒక్కటై ఈ రిజర్వేషన్లు అడ్డుకోవాలని వివిధ అగ్రవర్ణ పార్టీల్లో ఊడిగం చేస్తున్న బిసి నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి పార్టీలకు అతీతంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్స్ ఇచ్చే వరకు ఉద్యమించాలని రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న పాలకులు అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారంలోకి వచ్చారనే విషయం మర్చిపోయి కొన్ని వర్గాలకే ప్రయోజనం చేకూర్చే విధంగా పాలన కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైనా కులాలుగా కుల వృత్తులుగా విడిపోయిన బహుజనులు ఒక్కటై సంఘటితం కావాల్సిన అవసరం ఉందని ఉద్యోగులు, మేధావులు, కుల సంఘాల నాయకులు అంబేద్కర్ వాదులు, అణగారిన వర్గాల రాజకీయ నాయకులు ఏకతాటిపైకి వచ్చి గ్రామీణ స్థాయి బహుజనులకు ప్రజలకు జరిగే అన్యాయం పై అవగాహన కల్పించి ఏకతాటిపైకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.



# డబుల్ బెడ్ రూం ఇండ్లు పంచకపోతే పేద ప్రజలతో కలిసి ఆక్రమిస్తాం

## -- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*


పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించకపోతే పేద ప్రజలతో కలిసి ఆక్రమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ జమ్మికుంట జోన్ కమిటి ఆధ్వర్యంలో జమ్మికుంటలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, 2017 సంవత్సరంలో 30 కోట్ల నిధులతో శంఖుస్థాపన చేసి నేటికి కొన్ని ఇండ్లను నిర్మించి మరి కొన్నింటిని పునాదులకే పరిమితం చేసిందని, కొన్ని ఇండ్లు పూర్తయినప్పటికి వాటిని అర్హులైన పేదలకు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కొన్ని ఇండ్లు సగం వరకు పూర్తియినాయని వెంటనే వీటికి నిధులు కేటాయించి నిర్మాణం పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లను అర్హులకు కేటాయించకపోవడంతో ఇండ్లలో అసాంఘిక కార్యక్రమాలకు, మందుబాబులకు అడ్డాలుగా మారియని పశువుల కొట్టాలిగా తయారవుతున్నాయని, వీటిలో గొర్రెల మందలను ఉంచుతున్నారని వెంటనే అధికారులు స్పందించి వీటిని అరికట్టాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇండ్లు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, పట్టణ కార్యదర్శి కొప్పుల శంకర్, నాయకులు బాసిర సంపత్ రావు, చిల్పూరి రాములు, కన్నం సదానందం, పుల్లూరి రామస్వామి, రావుల ఓదెలు, జక్కుల రమేష్, సిరికొండ మదనయ్య పాల్గొన్నారు.



# తాడికల్ లో 15 సంవత్సరాల తరువాత విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

తాడికల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2006 - 2007 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 15 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాడికల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల అభివృద్ధి మా అభివృద్ధి అని చదువుతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమన్నారు. అనంతరం విద్యార్థులు పూలమాలలతో, శాలువాలతో ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో 2006 - 2007 సంవత్సరంలో బోధించిన అధ్యాపకులు సదానందం, శంకరయ్య, భాస్కర్, రాం ప్రసాద్, పుల్లారెడ్డి, అశోక్, ప్రవీణ్ లు పాల్గొని అప్పటి తీపి జ్ఞాపకాలను పూర్వవిద్యార్థులతో కలిసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండి. అజీముద్దీన్, రైతు అనిల్, ఎండి. అబీబ్, కూరపాటి మారుతి, అనగోని బాలాజీ, బిత్తిని అనిల్, జక్కి అనిల్, జక్కి అశోక్, సముద్రాల సతీష్, ఇజ్జగిరి రమేష్, ఏనుగుల రాజ్ కుమార్, మర్రి రాజు, గడ్డి రమేష్, ఆడెపు రాజ్ కుమార్, దుబ్బాక మహేష్, సతీష్, మానస, రేష్మ, కృష్ణవేణి, మనీషా, రూమా భాగ్యలక్ష్మి, లావణ్య తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రసమయిపై దాడులు సరికావు

## -- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్‌పై కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడడం సరికాదని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గన్నేరువరం మండలం గుండ్లపల్లి మీదుగా మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన వాహనంలో అటువైపు వెళ్తుండగా కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సరికాదని హెచ్చరించారు. మానకొండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని వారు అతని మంచితనాన్ని అలుసుగా తీసుకుని ఇలాంటి చర్యలకు పాల్పడడం పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, బేషరతుగా ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. క్రమశిక్షణకు మారుపేరైనటువంటి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఓపికను సహనాన్ని పరీక్షించవద్దని, మేము కనుక దాడులకు పాల్పడితే కాంగ్రెస్ ఇతర పార్టీలు భూస్థాపితం కాక తప్పదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



# బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ ఆర్ట్ పెయింటింగ్ బహుకరణ

## -- ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు)

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కాన్ఫరెన్స్ న్యూఢిల్లీ కరోల్ బాగ్‌లోని గర్వాల్ భవన్‌లో నిర్వహించగా ఆదివారం జమ్మికుంట కు చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు) అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చిత్రపటాన్ని ఆర్ట్ పెయింటింగ్ గీసి ఆయనకు అందజేశారు. ఈ ఆర్ట్ పెయింటింగ్‌ను కర్ణాటక రాజ్యసభ సభ్యులు హనుమంతయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. వారు ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ.... సినీ తారలు రాజకీయ నాయకులు చిత్రపటాలను వేసి ఇవ్వడమే సినీ తారలు రాజకీయ నాయకులు చిత్రపటాలను వేసి ఇవ్వడమే చూశాను కానీ నాలాంటి స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేసే నా చిత్రపటాన్ని పెయింటింగ్ వేసి అందించడంతో ఆ పెయింటింగ్ చూసి ఆనందం వ్యక్తం చేసి సుమారు 20 నిమిషాల పాటు చిత్రం గురించి సభలో వివరించడం జరిగిందని తెలిపారు.




# వృద్ధురాలికి చేయూత అందించిన యాదవ సంఘం మండల అధ్యక్షులు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధురాలు తాళ్ళపల్లి సాయమ్మ అనారోగ్యం పాలై పక్షపాతంతో బాధపడుతుండగా జమ్మికుంట మండల యాదవ సంఘం అధ్యక్షులు జమ్మికుంట మెకానిక్ సంఘం అధ్యక్షులు సింగవేణి ఓదెలు స్పందించి వృద్ధురాలికి స్టాండు, ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకుని చేయూతనందించారు. ఉన్నంతలో నిరుపేద వృద్ధులను ఆదుకోవాలని ఆయన కోరారు. తన వంతు చిరు సహాయం చేశానని ఆయన పేర్కొన్నారు.



# కుమ్రం భీం జిల్లా విద్యార్థులకు అరుదైన అవకాశం

**పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో పాల్గొనేందుకు అవకాశం**

**... కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయం నుండి ముగ్గురు విద్యార్థుల ఎంపిక**

**... ఈనెల 14, 19వ తేదీల్లో జాతీయ నాయకుల జయంతి కార్యక్రమంలో పాల్గొననున్న విద్యార్థులు**

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

పార్లమెంట్ సెంట్రల్‌హాల్‌లో జాతీయ నాయకుల జయంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యార్థులకు అరుదైన అవకాశం లభించినట్లు విద్యాలయ ప్రిన్సిపల్ చక్రపాణి తెలిపారు. జవహర్ నవోదయ విద్యాయలంలో చదువుతున్న టి.కళ్యాణ్ శ్రీవాత్సవ (8వ తరగతి), రిషి ఆరాధ్యా (8వ తరగతి),ఎన్.అక్షయ దీపక్ (పదో తరగతి) విద్యార్థులు ఎంపిక కాగా వీరు ఈనెల 14న జరిగే జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, 19వ తేదీన జరిగే ఇందిరాగాంధీ జయంతికి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. దేశ విద్యార్థులు యువతలో జాతీయ భావం పెంపొందించడానికి, దేశ స్వాతంత్ర్యానికి,ఔన్నత్యాన్ని పెం పొందించడానికి కృషి చేసినటువంటి జాతీయ నాయకుల గురించి అవగాహన పెంపొందించడానికి కేంద్ర విద్యాశాఖ యువజన క్రడల మంత్రి త్వశాఖ, పార్లమెంటరీ సెక్రటేరియట్ సెంట్రల్ హాల్‌లో జరిగే జాతీయ నాయకుల జయంతి ఉత్సవాలకు పాఠశాలల్లో, కళాశాలల్లో చదివే విద్యార్థులను ఆహ్వానించే నూతన ప్రక్రియను ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గత అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి నుండి ప్రారంభించింది. దీనిలో భాగంగా ఈనెల 14న జరిగే జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, 19వ తేదీన జరిగే ఇందిరాగాంధీ జయంతికి దేశ వ్యాప్తంగా 25 మంది విద్యార్థులను ఆహ్వానించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయా పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థులకు అవకాశం దక్కగా ఇందులో కాగజ్‌నగర్ జవహర్ నవోదయ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. వీరు పార్లమెంట్ సమావేశ మందిరాన్ని ప్రధానమంత్రి గ్రంథాలయాన్ని, మ్యూజియంను, యుద్ధ వీరుల స్మారక స్థలాన్ని సందర్శించే ఏర్పాటు కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. వీరి ప్రయాణానికి, వసతికి కావలసిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రభుత్వం చేసిందన్నారు. మొత్తం దక్షిణ భారతదేశంలో నవోదయలో ఈ రెండు కార్యక్రమాలకు ఏడుగురు విద్యార్థులు ఎంపిక కాగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయానికి చెందిన విద్యార్థులకు విద్యా విషయంలో, శాస్త్ర సాంకేతిక విభాగాల్లో నూతన ఆవిష్కరణల విషయంలో దేశంలోనే మెరుగైన ప్రదర్శనకు దక్కిన గౌరవానికి దక్షిణ భారతదేశ నవోదయ విద్యాలయ సమితి ఉపసంచాలకులు టీ.గోపాలకృష్ణ ప్రిన్సిపాళ్లు, సిబ్బంది, విద్యార్థులను అభినందించినట్లు తెలిపారు.









## చింతగూడ కోయవాగు మున్నూరుకాపు సంఘం సమ్మేళనం

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కాపు సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు.



ఇటీవల నూతనంగా చింతగూడ కోయవాగు గ్రామ మున్నూరు కాపు సంఘం ఎన్నికైన సందర్భంగా సిర్పూర్(టి) మండలంలోని పెద్దబండ సమీపంలో గల భీమన్న గుడి వద్ద కాపు సంఘం సభ్యులు, కాపు సోదరులు అందరూ కలిసి కాపు సమ్మేళనం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోవిందుల రాజన్న, ఉపాధ్యాక్షుడు ముదం మల్లేష్, కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి రాచకొండ జగ్గారావు, ప్రచార కార్యదర్శి సత్యం శెట్టి శ్రీను, మున్నూరు కాపు సోదరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ 3వ మహాసభలు

*కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :*

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) 3వ మహాసభలు ఆదివారం శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ముంజం ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మికులకు ఇస్తున్న వేతనం నెలకు రూ. 21వేలు అమలు చేయాలని అన్నారు. అదే విధంగా కార్మికులకు దళిత బంధు స్కీమ్ వర్తింప చేయాలని, మున్సిపల్ కార్మికులు చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారని, ఇండ్లు కూడా సరిగా లేవని ముఖ్యమంత్రి చొరవ తీసుకొని మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని 10 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న 2012 నుండి 2014 వరకు కార్మికుల వేతనాల్లో కటింగ్ చేసిన ఈపీఎఫ్ రూపాయలను నేటి వరకు కూడా కార్మికుల వ్యక్తిగత అకౌంట్‌లలో జమ చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తూ కార్మికులకు అన్యాయం చేయడం తగదని అన్నారు. అలాగే ప్రభుత్వం ఏ ఒక్క కార్మికునికి కేటగిరిల వారిగా గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలకు నూతన ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్రఫ్, కమిటి సభ్యులు ఈ శంకర్, జి.సంజీవ్, ఇ.శంకరమ్మ, కె. మల్లేష్, పి. రమేష్, కె.అశోక్, చిప్పకుర్తి సమీ, సదాశివ్, ఎస్.చిన్నయ్య, బాపు, ఇ.సత్తయ్య, శంకర్, బాయమ్మ, తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.




## తిర్యాని జెడ్పి పాఠశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*తిర్యాని,ప్రభాతవార్త:*

తమ దగ్గర విద్యను అభ్యసించిన విద్యార్థులు సమాజంలో మంచి ప్రయోజకులై జీవితంలో ఉన్నత స్థాయిలో రాణించినప్పుడు గురువులకు కలిగే ఆనందం అనిర్వచనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఆదివారం తిర్యాని మండల కేంద్రలోని స్థానిక జెడ్పి పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అప్పటి తమ ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు గుస్సాడి నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికి వారిని సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అనేవాడు నాలుగు గోడల మధ్య నల్లబల్లపై బలపంతో అరిగిపోతు విద్యార్థుల జీవితాల్లో వెలుగులను నింపేవాడని అయితే ఆసమయంలో తాము బోధించే విద్యను చక్కగా అందిపుచ్చుకుని సమాజంలో ఉత్తమంగా సంస్కారవంతమైన పౌరులుగా పేరు తెచ్చుకోవడమే విద్యార్థులు తమకు ఇచ్చే మంచి బహుమతి అన్నారు.తాము ఈ కార్యక్రమం ద్వారా గత రెండు దశాబ్దకాలం క్రిందటి ఈ జెడ్పి పాఠశాలతో పాటు విద్యార్థులతో తమకు ఉన్న అనుబంధాలను నెమరు వేసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.గతంలో లాగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడేలా కృషి చేయాలని వారు కోరారు.అప్పటి తమ ఉపాధ్యాయ బృందంతో పాటు పూర్వవిద్యార్థులను ఇలా ఒకే వేదికపై కలవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో తిర్యాని జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెద్మకి రాము,తెలుగు పండిత్ జె శ్రీనివాస్,పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయులు కృష్ణభాస్కర్ ,సీతారాం ,చతుర్వేది,లక్ష్మణ్,సంతోష్ కుమార్,వెంకటరమణ బాబురావు ,శ్రీనివాస్ ,సుద్దాల మధుకర్, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.



## మైనార్టీ గురుకులం ఆకస్మిక తనిఖీ

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలం బలగలలోని బాయ్స్ (1) మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో జిల్లా ఆర్ఎల్‌సీ శ్రీధర్, జిల్లా మైనార్టీ వెల్ఫర్ ఆఫీసర్ షేక్ మహమూద్ రబ్బాని ఆదివారం పాఠశాలలో గల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీరు, విద్యుత్, రోడ్ల సమస్య, విద్యార్థులకు అందిస్తున్న భోజనాలతో పాటు స్టోర్ రూమ్‌లోని వస్తువులను తనిఖీ చేసినట్లు వారు తెలిపారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అదే విధంగా విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజన వసతి సౌకర్యాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, స్టోర్‌రూమ్, వంటదగి హాస్టల్ గదులను పరిశీలించారు. విద్యాబోధన, వసతుల కల్పన, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండటం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నారం బాయ్స్ 2 ప్రిన్సిపల్ జబ్బర్, బాయ్స్ 1 ఇంచార్జి ప్రిన్సిపల్ ఇర్షాదుల్లా ఖాన్, ఇంచార్జి వార్డెన్ రవిచంద్ర, ఉపాధ్యాయులు జావీద్ ఖాన్, పిటి చిరంజీవి, పాల్గొన్నారు.



## ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. కార్తీకమాస ప్రత్యేక పూజల్లో భాగంగా ఆదివారం వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి



సంధ్యారాణి సుగుణాకర్ రావు, రాష్ట్ర మహిళా గౌడ సంఘం మహిళ ప్రధాన కార్యదర్శి అరుణ మనోహర్‌గౌడ్‌తో పాటు 13 జంటలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం జరిగింది. ఈ వ్రతంలో కూర్చున్న జంటలకు వెండి సత్యనారాయణ స్వామి ప్రతిమలు ఆలయ ఛైర్మన్ రాజేశ్వర్‌రావు ఇవ్వడం జరిగింది. ఈ క్యార్రమంలో ఆలయ ఈఓ. వేణుగోపాల్ గుప్త, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామాల్లో జోరుగా మందు విక్రయాలు

## ఊరూరావెలుస్తున్నదుకాణాలు
## మామూళ్ల మత్తులో అధికారులు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరురా బెల్టు షాపులు విచ్చల విడిగా వెలుస్తున్నాయి.దీంతో సామాన్యులు పొద్దుంతా పని సంపాదించిన డబ్బును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. ఈ దందా తలమడుగు మండలంలో దర్జాగా సాగుతోంది. అదే విధంగా కల్తీమద్యం మహారాష్ట్ర నుంచి దేశీదారు రవాణా జరుగుతోంది. ఈ దందా అధికారుల కన్నుసైగలలోనే ఈ తంతు కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు, పోలీసులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. అంతే కాకుండా ఎక్కడపడితే అక్కడ మద్యం విక్రయించరాదని ఆదేశాలున్నాయి.అయినా ఆ నిబంధనలు ఎవరు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. దీంతో మద్యం అమ్మకాలు జోరుగు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చల విడిగా వెలుస్తున్నాయి.తలమడుగు మండలానికి ఆనుకొని మహారాష్ట్ర రాష్ట్రం ఉండడంతో అక్కడి నుంచి సులువుగా తలమడుగు మండలంలోని పలు గ్రామాలకు చెందిన దేశీదారును కొంత మంది తీసుకొచ్చి ప్రజలకు అమ్ముతుంటే అధికారులు ఏం చేస్తున్నారో తెలియడం లేదు. మహారాష్ట్ర దేశీదారుకు ఒక రేటుతో వస్తే తీసుకొచ్చి దేశీదారు వ్యాపారులు రెట్టింపు రేటుకు అమ్మి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. కొన్ని గ్రామాలకు అయితే మండల కేంద్రంలో ఉన్న పోలీసు స్టేషన్ ముందర నుంచి అంటే రాజమార్గం నుంచి వెళ్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలో రెండు వైన్స్‌లు ఉన్నాయి. మండల కేంద్రంలో ఒకటి, సుంకిడి గ్రామాల్లో గ్రామంలో ఒకటి ఉంది. కొన్ని గ్రామాలల్లో గ్రామాల అభివృద్ధి కోసమని ఊరు మీద పాటపడి బెల్ట్ షాపుల ఏర్పాట్లకు ఉతమిస్తున్నారు.దీంతో వీధుల్లో మద్యం దొరకడంతో యువకులు కూడా మద్యం బాటపట్టి వారి భవిష్యత్‌ను కోల్పోయే పరిస్థితి నెలకొన్నాయి.

**పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

బెల్టు షాపులను అరికట్టాల్సి న ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో ఎన్ని బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు అనే పూర్తి సమాచారం ఎక్సైజ్ అధికారుల వద్ద ఉన్నా ఇప్పటి వరకు ఏ బెల్టు షాపుపై దాడులు చేసిన దాఖలాలు లేవు. బెల్టు షాపుల నిర్వాహకుల దగ్గర మామూళ్ల తీసుకోవడంతోనే చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో వెలుస్తున్న బెల్టు షాపులను, దేశీదారు నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.



## పట్టుబడ్డ బియ్యాన్ని సీజ్ చేసిన అధికారులు

**ముథోల్,ప్రభాతవార్త :**

ముథోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో గల రైస్ మిల్లులో గత రెండు రోజుల క్రితం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా బియ్యం నిల్వలను సైతం పరిశీలించారు. మొత్తం 125 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను తనిఖీల సందర్భంగా గుర్తించారు. ఆదివారం డీఎస్ఓ తనుజ రైస్ మిల్లు తనిఖీ చేశారు. పట్టుబడ్డ పీడీఎస్ బియ్యం ముథోల్ గోదాంకు తరలిస్తున్నట్లు వెల్లడించారు. భైంసా మండలంలోని వానల్పాడు గ్రామంలోని రైస్ మిల్ బియ్యం సరఫరా అయినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. పై రెండు రైస్ మిల్లులకు ఖరీఫ్ సీజన్ లోని ధాన్యం సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రైస్ మిల్లు యజమానులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట డిటి రమేష్, తదితరులు ఉన్నారు.



## ఆర్టీసీ పథకాలపై కళాజాత ప్రదర్శన

**చందుర్తి, ప్రభాతవార్త :**

ఆర్టీసీ పథకాలపై చందుర్తి మండలం నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లె, తిమ్మాపూర్, రామన్నపేట గ్రామాల్లో ఆదివారం వేములవాడ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రజా రవాణా చైతన్యయాత్ర నిర్వహించారు. డిపో మేనేజర్ భీంరెడ్డి ఆధ్వర్యంలో ఈ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులతోనే ప్రయాణీకులకు క్షేమ ప్రయాణం లభిస్తుందన్నారు. ఆర్టీసీ సంక్షేమ పథకాల గురించి వివరించారు. డిసెంబర్ నెలలో అధికంగా పెళ్లి ముహూర్తాలు ఉన్నందున చాలా తక్కువ ధరలతో ఎలాంటి డిపాజిట్ లేకుండా పెళ్ళిళ్లకు బస్సులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వికలాంగులకు, డయాలసిస్ పేషెంట్లకు, హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు పాస్‌లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్టీసీ కళాబృందం అసిస్టెంట్ మేనేజర్ వర్ణిలాల్, పిఆర్‌వో శ్రీనివాస్ యాదవ్, గ్రామ సర్పంచ్‌లు ప్రజలు పాల్గొన్నారు.




## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం గల్ఫ్ కార్మికుల విరాళం రూ.2.21 లక్షలు

**ధర్మపురి, ప్రభాతవార్త :**

ధర్మపురి మండలం జైన గ్రామంలో గోదావరి నది ఒడ్డున నిర్మించతలపెట్టిన గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.2 లక్షల 21 వేయి 450లు విరాళం అందించారు. గల్ఫ్ సంఘం అధ్యక్షుడు చెన్నంగుల పోచయ్య ఆధ్వర్యంలో ఇజ్రాయిల్‌కు చెందిన 55 మంది గల్ఫ్ కార్మికులు ఇట్టి విరాళాన్ని అందించగా, గంగమ్మతల్లి ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా గల్ఫ్ గంగపుత్ర వ్యవస్థాపకులు సముద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ గుడి నిర్మాణం కోసం దాతలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లయ్య, ఉపాధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి దుబ్బయ్య, సభ్యులు రమేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్ వార్త

## రైస్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

**ముథోల్,ప్రభాతవార్త :**

ముథోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో ఆదివారం అంజనీపుత్ర రైస్ మిల్లును ముథోల్ ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల సౌకర్యార్థం రైస్ మిల్లును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ముథోల్ ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, వైస్ ఎంపిపి లావణ్య రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి లక్ష్మీ, నర్సాగౌడ్, ఇచ్చోడ జడ్పిటిసి అనిల్ జాదవ్, బాసర జడ్పిటిసి వసంత రమేష్, రైస్ మిల్లు యజమాని నరేందర్ రాథోడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, రైతులు, పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ సాధించిన విద్యార్థికి సన్మానం

**ముథోల్,ప్రభాతవార్త :**

భైంసా పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన తరుణ్ అగ్రే జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకుతో ఈఎస్ఐ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఆదివారం రోజున మాజీ కౌన్సిలర్ గంగాధర్ దగడే, ప్రముఖ కాంట్రాక్టర్ ఆనంద్‌రావు షహనే ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానించి అభినందించారు. విద్యార్థులు కష్టపడి లక్ష్యాన్ని చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఘన్‌శ్యామ్ అగ్రే, తదితరులు పాల్గొన్నారు.



## బాసర ఆలయంలో భక్తుల రద్దీ

**బాసర,ప్రభాతవార్త :**

బాసర శ్రీ జ్ఞానసరస్వతి దేవి దివ్య దర్శనానికి భక్తులు క్యూలైన్‌లో బారులు తీరారు. కార్తీక పౌర్ణమి మాసము, రెండవ శనివారం, ఆదివారం కారణంగా తెలంగాణ, మహారాష్ట్ర నుండి అధిక సంఖ్యలో భక్తులు దర్శనం కొరకు కొన్ని గంటలు వేచి ఉన్నారు. అటు వీఐపీ దర్శనములు, అక్షరాభ్యాసములు జరుగుటకు భక్తులు వేచి ఉన్నారు.



# ఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి సుజయ్**

*మానకొండూర్,ప్రభాతవార్త :*

పేద ప్రజలకు ఎలాంటి రూపాయి ఖర్చు లేకుండా జిల్లా న్యాయ సేవ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి సుజయ్ అన్నారు. ఆదివారం మండలంలోని వెల్ది గ్రామ పంచాయితీ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,చైల్డ్ లైన్ 1098 సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి సుజయ్ పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం కోసం న్యాయ సేవ సంస్థ కృషి చేస్తుందన్నారు. ప్రజలకు చట్టాలపై న్యాయ సేవ సంస్థ ద్వారా అందించే సేవల గురించి అవగాహన కల్పించారు. అనంతరం చైల్డ్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ మాట్లాడుతూ చైల్డ్ లైన్ 1098 ఉచిత నెంబర్, బాల్య వివాహాలపై, లైంగిక వేధింపుల పై. స్మార్ట్‌ఫోన్ వాడటం వలన జరిగే అనర్థాలు, బాలికలకు ఏ విధమైన సమస్యలు వస్తాయి వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలి అని అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఫేస్బుక్, వాట్సాప్ ద్వారా వచ్చే అనర్థాలు గురించి, వాటికి పెట్టుకునే పాస్వర్డ్ గురించి, ఫేస్బుక్, వాట్సాప్ ఎలా ఉపయోగించాలని, స్టేటస్ లు ఆక్టివిటీ లు పెట్టేటప్పుడు చేసే తప్పిదాలు వాటి ద్వారా మోసాల గురించి అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్న బాల బాలికలకు చైల్డ్ లైన్ 1098 ఉచిత నెంబర్ 24 గంటలు పని చేస్తుందన్నారు. అందరు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని అన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, చైన్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ కు గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు, మహిళలు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీ సాయి కుమార్, ఎంపీటీసీ రుద్రవరం పద్మాప్రభాకర్, న్యాయవాది గడమల్ల శ్రీనివాస్, చైల్డ్ లైన్ 1098 టీం మెంబర్ సాయి కిరణ్, పిఎల్‌వి ముజీబ్, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ బహిరంగ సభను జయప్రదం చేసిన వారందరికి ధన్యవాదాలు

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



రామగుండంలో ప్రధాని మోడీ బహిరంగ సభను జయప్రదం చేసిన వారందరికి బిజెపి నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణిసంస్థను ప్రైవేటుపరం చేయనున్నారని అసత్యాలను ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీకి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన శరాఘాతంగా మారిందని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కూడా బిజెపి జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్ కట్కూరి సత్యనారాయణ, నాయకులు మోర మనోహర్, వేల్పుల రమేష్, గంగుల సంతోష్, పడాల శ్రీధర్, మోసమపల్లి శ్రీధర్, పిట్ట భాస్కర్, మేకల సతీష్, నక్క శ్రీను తదితరులున్నారు.

## కులవృత్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

**పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



కులవృత్తులకు చేయూతనిచ్చి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మేరు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న జీవన్‌రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రెడీమెడ్ దుస్తులతో మేరు కులవృత్తికి విగాతం కలుగుతోంది. కుటుంబ సభ్యులకు విద్య,వైద్య సదుపాయం కల్పించడంలో మేరు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. కుల వృత్తులను కాపాడాల్సిన సామాజిక బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని జీవన్‌రెడ్డి అన్నారు. కుల వృత్తికి అవసరమైన పనిముట్లు,పెట్టుబడి సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రతిమేరు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తానని జీవన్‌రెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో తెరాసా మైనార్టీ యూత్ నాయకుల చేరిక

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



తెరాసా మైనార్టీ యూత్ నాయకులు మెహ్మద్ మెహ్రాజ్‌తోపాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నివాసం వద్ద వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని అన్నారు. రానున్న కాలంలో దేశంలో, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

## సింగరేణి క్వార్టర్‌లో చోరీ

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యైటింక్లయిన్‌కాలనీ శివాలయం గుడి వద్ద టిటూ 1386 క్వార్టర్‌లో శనివారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పర్తి సంపత్ రెడ్డి దంపతులు శనివారం మధ్యాహ్నం కరీంనగర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లి ఆదివారం సాయంత్రం ఇంటికి వచ్చినట్లు తెలిపారు. తాళం తీసి ఇంటిలోకి ప్రవేశించగానే బీరువా తలుపులు తెరిచి వస్తువులన్ని చిందవందరగా పడేసి వెనుక డోరు తెరిచి ఉండటంతో పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఇంట్లో ఒక లక్ష రూపాయల క్యాష్, అర తులం బంగారం, 14 తులాల వెండి అభరణాలు చోరీకి గురైనట్లు వారు తెలిపారు. సంఘటన స్థలానికి టూటౌన్ 2వ సిఐ అఫ్జలుద్దీన్, ఎస్ఐ కళాధర్ రెడ్డి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ మండలం మారుపాక గ్రామంలో మంగళవారం రోజున ఆయుష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశాల నిర్వహిస్తున్నామని వైద్యురాలు నీరజ తెలిపారు. మంగళవారం ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయంలో శిబిరాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఉచిత వైద్య శిబిరంలో జ్వరం దగ్గు జలుబు మోకాళ్ళ నొప్పులు బిపి షుగర్ వంటి అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*చొప్పదండి ప్రభాతవార్త:*



25 సంవత్సరాల తర్వాత బాల్య మిత్రులు ఒకే చోట కలుసుకోవడం చెప్పుకోలేని మధుర అనభువం ఆదివారం స్థానిక వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో గీతా విద్యాలయం పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివని 50 మంది విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళానాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గురువులతోపాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆత్మీయంగా ఒకరికొకరు పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతస్థానంలోగౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని విద్యార్థుల ఉన్నతినితెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని అన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో పొలిటిషన్‌లాగా కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లువిద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను శాలువాలతో సన్మానించి బొకేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం ఆనందరెడ్డి, సిరిపురం ఆనందం, గౌడ వెంకటస్వామి, ముద్దసాని శ్రీనివాస్, బైరి సత్యనారాయణ, బైరి రాజేశం, దండే సత్యానంద్, మధునయ్య, మేడి చంద్రయ్య, ప్రధానోపాధ్యాయులు, పలువురు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మూలసాలలో ఉచిత వైద్య పరీక్షలు

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



మండలంలోని మూలసాల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్, లయన్స్ క్లబ్ విజన్ కేర్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించి ఉచిత వైద్య శిబిరంలో భాగంగా కంటి, మధుమేహ, రక్తపోటు పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ ఎలగందుల శంకరయ్య హాజరై ప్రారంభించారు. 127 మందికి పరీక్షలు నిర్వహించారు. 22 మందికి కంటిలో శుక్లాలు ఉన్నాయని నిర్ధారించారు. వారికి రేకుర్తి కంటి ఆసుపత్రిలో వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకరాంతో కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వేల్పూరి సంపత్ రావు, పూదరి దత్తా గౌడ్, బెల్లంకొండ జైపాల్ రెడ్డి, బూతగడ్డ చందు, పిట్ట వెంకటేష్, కనపర్తి అనిల్ చారి, భాస్కర్ రావు, సదయ్య అతిఫ్ తదితరులున్నారు.

## పార్టీపై ప్రేమను చాటిన ఉపసర్పంచ్ తిరుపతి

**- తన కార్యాలయం ముందు అభిమాన నేతల ఫ్లెక్సీచిత్రాలు ఏర్పాటు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి బిఆర్ఎస్ పార్టీపై తనకున్న అభిమానాన్ని చాటాడు. సుధీర్ఘ కాలంగా పార్టీలో కొనసాగుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్ సారథ్యంలో నిరంతరం ప్రజా సేవకై తపిస్తూ ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్న తిరుపతి తనకు పార్టీపై, సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లపై ఉన్న అభిమానంతో తన కార్యాలయం ముందు వారి చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీ చిత్రాలు సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారిపై ఉండడంతో ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

## అనాధవృద్ధుడిని అక్కున చేర్చుకున్న అన్నం

*గార్ల, నవంబర్13 ప్రభాతవార్త:*
మండల కేంద్రంలో రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న అనాధ వృద్ధుడిని అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అన్నం ఆదివారం మండల కేంద్రానికి చేరుకొని అనాధ వృద్ధుడితో ఎస్సై బాణోత్ వెంకన్న కలుసుకొని సమాచారం ఇవ్వగా అనాధవృద్ధుడికి ఆర్థిక సహాయం అందించారు. అనాధలు, మానసిక, వృద్ధులను, వికలాంగులకు ఆశ్రయం కల్పించి దగ్గరుండి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎస్సై అన్నారు.

## కన్నులపండువగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

*జఫర్‌గడ్, నవంబరు13 ప్రభాతవార్త :*
మండలకేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో అంగరంగ



వైభవంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ఆదివారం నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సుప్రభాతం ప్రభోదకి సేవా కాలం ఇత్యాసనా కార్యక్రమం అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామిని గరుడ వాహనంపై ఊరేగించారు.

## గీతాశ్రమ దేవాయలంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

*జనగామ టౌన్, నవంబరు13 ప్రభాతవార్త :*
కార్తీకమాసం రెండవ ఆదివారం సందర్భంగా మన గీతాశ్రమ దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆదివారం



ఘనంగా నిర్వహించారు. పూజారి రాజేశ్వర భార్గవ ఆధ్వర్యంలో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో 30జంటలు పాల్గొన్నారు. ఈసందర్భంగా పూజారి రాజేశ్వర భార్గవ మాట్లాడుతూ కార్తీకమాసంలో సత్యనారాయణ స్వామి వ్రతం చేయడం వల్ల సకలశుభాలు కోరికలు నెరవేరుతాయని మన వేదపురాణాలలో స్వామీజీలు వివరించారు. ఈ వ్రతం చేయడం వల్ల మంచి పాడిపంటలు అభివృద్ధి చెందుతాయని, వ్యాపారాలు జరుగుతాయని, దేశం, రాజ్యం ప్రజలు అష్టఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో విరాజిల్లుతారని వివరించారు. కార్యక్రమంలో కొడిపాక బాలరాజు, ప్రభాకర్, నాగరాజు, బచ్చుబాలనారాయణ, అరుగుల శ్రీనివాస్, బెలిదె శ్రీధర్, తాళ్లపల్లి దశరథ, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## జీపీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు13 ప్రభాతవార్త :*
తెలంగాణ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు స్టేషన్‌ఘన్‌పూర్ తెరాస ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం యేసుబాబు జన్మదినం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందచేసి ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మండలంలోని శివునిపల్లి గ్రామపంచాయతీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెరాస యూత్ మండల అధ్యక్షుడు గుండె మల్లేశ్, విశ్వనాథపురం గ్రామ అధ్యక్షుడు గుర్రపు నర్సింహులు, గాదెరాజు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్‌కృషి

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి**

*బచ్చన్నపేట, నవంబరు13 ప్రభాతవార్త :*
పలు గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కట్కూరు గ్రామంలో కొన్నె, చిన్నరామన్‌చర్ల గ్రామాలలో కట్కూరు గ్రామ సర్పంచ్ ముసిని సునిత, కొన్నె గ్రామసర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, చిన్నరామన్‌చర్ల గ్రామసర్పంచ్ ఖలీల్ బేగం అధ్యక్షతన ఉప ఆరోగ్యకేంద్రాలు, పంచాయతీ భవనాలకు భూమిపూజ శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగిన సమావేశాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఎనిమిదేళ్ల ప్రభుత్వ పాలనలో కులవృత్తులకు, రైతాంగానికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాల్లో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా సీఎం కేసీఆర్ తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కట్కూరులో రూ.16లక్షల నిధులతో ఆరోగ్య ఉపకేంద్రం, కొన్నె గ్రామంలోను 16లక్షల నిధులతో ఆరోగ్య ఉపకేంద్రం, చిన్నరామన్‌చర్లలో 25లక్షల ఎన్‌ఆర్‌జీఎస్‌నిదులతో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజల కోరిక మేరకు మొండికుంట నుంచి పోచన్నపేట వరకు బీటీరోడ్డు మంజూరును త్వరలో చేసి పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం పంచాయతీ భవనంకు స్థలం అందచేసిన పిన్నింటి విజయ పిన్నింటి బాపురెడ్డిలను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎడవెల్లి కృష్ణారెడినడ, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడినడ, జడ్పీటీసీ భాగ్యలక్ష్మి అంజయ్య, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మండలపార్టీ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడినడ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య, కోఆప్షన్‌సభ్యులు షబ్బీర్ అహ్మద్, కట్కూరు గ్రామశాఖ అధ్యక్షులు ముసిని శ్రీశైలం, వార్డు సభ్యులు రవి, నాగభూషణం, నాయకులు, కొన్నె గ్రామంలో లక్ష్మణ్‌గౌడ్, సాగర్, చిన్నరామన్‌చర్లలో ఆజామ్, ఎంపీటీసీ గుర్రాల లలిత నర్సిరెడ్డి, బాపురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రయ్య, మల్లారెడ్డి, జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు గొప్పవరం సీఎంఆర్‌ఎఫ్..

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు13 ప్రభాతవార్త :*
స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 14మంది లబ్ధిదారులకు రూ.5,04000 విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే రాజయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ పథకం ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆపర సంజీవనిలా నిలుస్తుందన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన చికిత్సకోసం సీఎం కేసీఆర్ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఎల్‌ఓసీ అందించి ఆదుకుంటున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం వైద్యఖర్చుల పరిమితిని రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు ఎంచడం జరిగిందని తెలిపారు. వివిధ గ్రామాలలో మెగా హెల్త్ క్యాంపులు పెట్టి సదరు హెల్త్ క్యాంపుల ద్వారా అక్కడే స్క్రీనింగ్ చేసి పుట్టుకతో వచ్చే జబ్బులుగానీ, దీర్ఘకాలిక జబ్బులు, గుండెజబ్బులను కనుగొని పెద్దపెద్ద కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన ఆపరేషన్స్ చేయించడం కోసం అవసరమైతే ఎల్‌ఓసీ ద్వారా రూ.10లక్షల వరకు ఇస్తూ ఆరోగ్య తెలంగాణగా పునర్మించడంలో భాగంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీలు, జడ్పీటీసీలు, మండలపార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



## పోచన్నపేట మిలినీయం బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

*బచ్చన్నపేట, నవంబరు13 ప్రభాతవార్త :*
మండలంలోని లిమ్రా గార్డెన్‌లోను పోచన్నపేట జిల్లా ప్రజాపరిషత్ సెంకడరీ పాఠశాలలో 1999-2000 పదవతరగతి మిలీనియం బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 22ఏళ్ల తదుపరి అందరు ఒకేవేదికపై కలిసి ఆత్మీయత చాటుకున్నారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులను పిలిపించుకుని పాదాభివందనం చేసి చిన్ననాటి గుర్తులను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ బ్యాచ్ విద్యార్థులు ఇకపై ఎవరికి ఆపద వచ్చినా ఒకరికొకరు కొంతమేరకు సహాయ పడాలని, తోచినంత తోడ్పాటు అందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గురువులు డీవీఎల్‌ఎన్.మూర్తి, బాలకిషన్, లక్ష్మారెడినడ, శ్రీనివాస్, నరసింహారెడినడ, బాలరాజు, పూర్వవిద్యార్థుల కమిటీ నిర్వాహకులు పోతుగంటి సంతోష్, ఈర్ల సునీల్, నర్ర భగత్, బాలకృష్ణ, రమేష్, రాజు, నరేష్, దుర్గాప్రసాద్, భూపాల్, రమేష్, శ్రీను, బాలజ్యోతి, కోమలత, శ్రీలత, రజని, అనిత, కవిత, సుకన్య, బాలమణితోపాటు 80మంది పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## వికలాంగులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు13 ప్రభాతవార్త :*
మండలంలోని తాటికొండ గ్రామంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి వికలాంగులతో సమావేశం నిర్వహించారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన వికలాంగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా అందే అంత్యోదయ కార్డులకు అర్హులైన వారికి ఎంపిక చేసి వారికి కార్డులు ఇవ్వాలని వైస్‌ఎంపీపీ స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అలాగే ఎవరైతే ఇల్లులేని నిరుపేద వికలాంగులను ఎంపికచేసి డబుల్ బెడ్ ఇల్లుకొరకు ఎంపికైన వారిపేర్లను స్థానిక ఎమ్మెల్యే రాజయ్య దృష్టికి తీసుకెళ్లుతానని హామీ ఇచ్చారు. వికలాంగులకు ఎటువంటి సమస్య ఉన్నా తనవద్దకు రావాలని తెలిపారు. సమావేశంలో సర్పంచ్ చల్లా ఉమాసుదీర్‌రెడినడ, 11వార్డు సభ్యుడు బర్మా రాజయ్య, ఆకారపు కుమార్, పులిగిల్ల రాజయ్య, ప్రతాపగిరి రవికుమార్, గద్దెరాములు, బుచ్చయ్య, మల్లయ్య, రాజు, సారయ్య, రామచంద్రారెడినడ, యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**-బాధిత కుటుంబాలకు రూ.30వేల ఆర్థికసాయం:**
తాటికొండగ్రామంలోని పలు వార్డులలో నీల కమలమ్మ, మావురపు సాయిలు, కోల వీరస్వామి, నలిమెల వెంకటయ్య, బాణాల వెంకటయ్య, గద్దె వెంకటమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ఆదివారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒక్కొక్క బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు బోయిని ఎల్లయ్య, ఉమ్మగోని రమ, ఎడమ లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తుపాకీతో సంచరిస్తున్న ఇద్దరి అరెస్టు

మొదటి పేజీ తరువాయి...

ఈ ఘటన సంబంధించి నిందితులను పోలీస్ కమిషనర్ కేంద్రంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను పోలీస్ కమిషనర్ సత్యనారాయణ వెల్లడించారు. హన్మకొండకు చెందిన సయ్యద్ మీరాజ్ అహ్మద్, కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన సత్తిరాజులు మానకొండూర్ మండల కేంద్రంలోని సమృద్ధి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని నిర్వహిస్తున్నారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ గ్రామానికిర చెందిన బత్తిని తిరుపతి గ్యాస్ సిలిండర్ డెలివరి బాయ్‌గా పని చేస్తున్నారడు. ఈ క్రమంలో గ్యాస్ వినియోదారులకు సకాలంలో గ్యాస్ సిలిండర్ డెలివరి ఇవ్వకపోవడంతో పలుమార్లు మందలించిన మార్పు రాకపోవడంతో విధుల నుండి తొలగించారు. తనను పనిలో నుండి తొలగించి ఇతరులతో పని చేపిస్తున్నాడనే అక్కసుతో వేములవాడకు చెందిన కట్కూరి రాజశేఖర్‌తో కలిసి గత నెల 6న సమృద్ధి గ్యాస్ ఏజెన్సీ గోదాంలో నిలువ ఉన్న 281 సిలిండర్లను దొంగలించి పలు ప్రాంతాలకు చేరవేశాడు. ఈ ఘటనపై ఏజెన్సీ యాజమానులు మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**దొంగతనం కేసుతో.. మర్డర్ స్కెచ్ బయటకు:** దొంగతనం కేసులో ప్రత్యేక దృష్టి సారించిన మానకొండూర్ పోలీసులకు కీలక సమాచారం దొరికింది. తనను అర్థికంగా నష్టం చేసిన ఇద్దరు యజమానులైన సయ్యద్ మిరాజ్ అహ్మద్, సత్తి రాజులను హతమార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుసుకున్నారు. బత్తిని తిరుపతిపై నిఘా ఉంచిన పోలీసులు ఆదివారం మానకొండూర్ మండలం ఈదులగట్టుపల్లి శివారులో పట్టుకున్నారు. అతనితో పాటు అనుచరుడు రాజశేఖర్‌లను అరెస్టు చేసి వారి నుండి రెండు నాటు తుపాకులు, 160 ఇండియన్ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తమదైన శైలిలో విచారించగా తన పాత పరిచయస్తుడైన లగడా అనే వ్యక్తితో సంప్రదించి ఉత్తరప్రదేశ్‌లోని స్టాఫ్ నెంబర్ 145లో రెండు తుపాకులను కొనుగోలు చేసి యూపిలో మూడు రౌండ్లు కాల్పులు చేసినట్లు చేసినట్లు నిందితుడు ఒప్పుడున్నట్లు సిపి సత్యనారాయణ తెలిపారు. కరీంనగర్ రూరల్ ఎసిపి అధ్వర్యంలో కేసు చాకచక్యంగా పని చేసిన మానకొండూర్ సిఐ రాజ్‌కుమార్, ఎస్ఐ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ రాజయ్య, కానిస్టేబుల్ హేమ సుందర్‌లను ప్రత్యేకంగా అభినందించారు. నిందితులను పోలీస్ కస్టడికి తీసుకొని ఒక టీంని యూపికి పంపించి సమగ్ర విచారణ చేయనున్నట్లు ఆయన తెలిపారు.






# ఓజాల హస్తకళ పనిముట్లు అద్భుతం

- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సతీమణి శ్రీజ - జూట్ బ్యాగ్‌ల తయారీ పరిశీలన



**జైనూర్,ప్రభాతవార్త :** ఓజాలు హస్తకళ ద్వారా తయారు చేస్తున్న పనిముట్లు అద్భుతమని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సతీమణి శ్రీజ అన్నారు. ఆదివారం మండలంలోని జంగాం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని ఓజాలు తమ హస్తకళ ద్వారా తయారు చేస్తున్న పనిముట్లను పరిశీలించారు. పనిముట్ల తయారీని కొనియాడారు. తయారు విధానం, క్రయ విక్రయాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ ద్వారా జూట్ బ్యాగ్ తయారి క్రయ, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జూట్ బ్యాగ్‌లను పరిశీలించారు. జూట్‌బ్యాగ్, హస్తకళ పనిముట్ల తయారి వీడియోలు చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభుదయ, వైస్ ఎంపీపీ చిర్లెలక్ష్మణ్, ఐకేపి ఏపీఎం సుజాత, పంచాయతీ క్యాదర్శి చెన్న మధు, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ సజ్జాద్ అలీ, తదితరులు ఉన్నారు.

# గడపగడపకు టాబ్లెట్స్

- ఉచితంగా బీపీ, షుగర్ కిట్‌ల పంపిణీ
- దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అండగా ప్రభుత్వం
- ప్రతి నెల ఇంటింటికి రూ.2 వేల విలువగల మందుల అందజేత
- వృద్ధాప్యంలో ఇబ్బంది లేకుండా దగ్గరకే మందులు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఆర్యోగ వంతమైనా తెలంగాణను నిర్మించేందుకు సర్కారు ఆ దిశగా అడుగులు వేస్తుంది. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అండగా నిలుస్తూ, ప్రతి నెల ఉచితంగా మందులను గడపగడపకు పంపిణీ చేస్తుంది. బీపీ, షుగర్ వ్యాధిలతో బాధపడుతున్న వారిని ఇప్పటికే గుర్తించి, వారికి ఉచితంగానే రక్తపరీక్షలు సైతం నిర్వహించి, కావాల్సిన మందులను అందజేస్తుంది. వృద్ధాప్యంలో బీపీ, షుగర్ వ్యాధిలతో అవస్థలు పడుతున్న వారి వద్దకే రూ.2 వేల విలువగల మందుల కిట్‌లను అందజేస్తుంది. దీంతో వారి దవాఖానాల చుట్టూ తిరుగకుండా ఇంటి దగ్గరకే పంపించడంతో ఇబ్బందులకు చెక్ పెట్టినట్లు అయింది. కోనరావుపేట మండలంలో 28 గ్రామాలు ఉండగా, ఇప్పటికే బీపీ, షుగర్ వ్యాధిలతో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగింది, వీరందరికి స్థానిక ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా ప్రతి నెలకు సరిపడా మందులను అందజేస్తున్నారు. మండల వ్యాప్తంగా బీపీతో బాధపతున్న వారు 985 ఉండగా, షుగర్ 478 ఉన్నట్లు గుర్తించారు. వీరికి ప్రతి నెల ఉచిత మందు కిట్‌లను అందజేస్తున్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా టెస్ట్‌లు చేసి, రిపోర్టు వెంటనే ఇవ్వడంతో పాటు మందులను కూడా అందజేస్తున్నారు. ఈ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ వేలల్లో పైసలు ఖర్చు చేస్తుండగా, వారికి మెరుగైనా వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వైద్యం కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లి అవస్థలు పడుకుండా మెరుగైనా వైద్యాన్ని ఇంటికే తీసుక వచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. బీపీ, షుగర్ బాధితులు ఇబ్బందులు పడడంతో పాటు ఆర్థిక భారం లేకుండా పరీక్షలు చేయడం, అసరమైనా మందుల అందజేయడం జరుగుతుంది. దీంతో బాధితుల తమకు ఇంటికే మందులు రావడంతో హార్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆరోగ్య కేంద్రంతో పాటు ఉప కేంద్రాల్లో పూర్తి స్థాయిలో వైద్య సేవలందించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ, వారి వైద్య సలహాలు, సూచనలు సైతం ఇస్తున్నారు. దీంతో ప్రభుత్వం అందించే ఉచిత కిట్స్ బాధితులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, దీనికి ప్రభుత్వానికి రుణపడి ఉన్నామన్నారు.





# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిటకిటలాడాయి. భక్తులు మొక్కులు తీర్చుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం ముందు కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలను చాటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాజకీయ కుట్రలతో
# రాష్ట్ర అభివృద్ధిని ఆపలేరు

- తెలంగాణ పన్నులతో గుజరాత్ అభివృద్ధి చేస్తున్నారు
- రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు
- మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** రాజకీయ కుట్రలు, కుతంత్రాలతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని ఎవ్వరు ఆపలేరని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని రాంనగర్ టవర్ సర్కిల్ ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టే జీఎస్టి, పన్నులతో గుజరాత్‌ను అభివృద్ధి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే టిఆర్ఎస్ లక్ష్యం అన్నారు. విశాలమైన రోడ్లు, అందమైన కూడళ్ళతో కరీంనగర్ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. నూతనంగా నిర్మించిన రోడ్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, రోడ్లు ఆక్రమించకుండా ప్రజలకు అసౌకర్యాలు కలుగకుండా చూస్తున్నామని తెలిపారు. రోడ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు ఆటోమేటిక్ స్వీపింగ్ మిషన్లను కొనుగోలు చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న రోడ్లను త్వరలోనే పూర్తి చేస్తామని, గడిచిన 50 సంవత్సరాల్లో జరగని అభివృద్ధిని 9 యేళ్ళలో చేసి చూపించామని వెల్లడించారు. కరీంనగర్‌ను టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దుతామన్నారు. శాంతి భద్రతలకు విగాతం కలుగకుండా పరిపాలన అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది పాదయాలు, కోతి చేష్టలతో రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో ఆంధ్ర పాలన మళ్ళీ అవసరమా అని ప్రశ్నించారు. తెలంగాణ సంపదను దోచుకునే ప్రయత్నం ఢిల్లీ, ఆంధ్ర పాలకులు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునిల్‌రావు, కార్పోరేటర్ శ్రీకాంత్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానాల పోస్టులకు నేడు అభ్యర్థులకు కౌన్సిలింగ్

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని బస్తీ పల్లె దవాఖానాల్లో లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టుల భర్తీకి ఇటీవల అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 14న కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. మెరిట్ ప్రతిపాదన రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం పోస్టింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు తెలిపారు. జిల్లాలో 27 పల్లె దవాఖానాల్లో ఎంఎల్‌హెచ్‌పిఎస్ పోస్టులు ఉన్నాయి. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలువనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అభ్యర్థులకు సమాచారం అందించామన్నారు. ఈ పోస్టులకు యంబిబిఎస్ దరఖాస్తులు 3, బిఎఎంఎస్ 77, స్టాఫ్ నర్స్‌లు 104 దరఖాస్తులు వచ్చాయన్నారు. డిఎంహెచ్‌వో కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 ని.లకు కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. మెరిట్, రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.